ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. HVJ37

★★★★ Telephones : 74212, 74343

GHANTA BRAND CIGARS
ఘంటా చుట్టలు
శ్రేష్ఠమైనవి
ఎందుకంటే ఇవి ఇతరచుట్టలవలె మీ అమూల్యమైన లాలాజలం అనే ఉమ్మిని విస్తారంగా బయటకు పోనీయక మీ జీర్ణశక్తిని తోడ్పడును.
రేవతి టుబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
ఉస్మాన్‌షాహి, హైదరాబాద్-500 012.

ఆంధ్రజ్యోతి

123657

సంపుటి 17 సంచిక 262 | విజయవాడ, మార్చి 28, 1977 సోమవారం | 6 పేజీలు 30 పైసలు

USHA LARGEST RANGE WIDEST CHOICE
ఉషా పంకాలు
తోకు ధరలకు లభించును.
విజయలక్ష్మి ఎలక్ట్రానిక్స్ | ప్రకాశం రోడ్డు, విజయవాడ - 2.

కేంద్ర మంత్రివర్గంలో చేరాలని జగ్జీవన్‌రాం, బహుగుణ నిర్ణయం

పార్లమెంట్ బయట ప్రజాస్వామ్య కాంగ్రెసు ప్రత్యేకపక్షంగా కొనసాగగలదని వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 27 —

ప్రజాస్వామ్య కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ కేంద్ర మంత్రివర్గంలో చేరాలని నిర్ణయించారు.

ప్రజాస్వామ్య కాంగ్రెసు అగ్రనాయకులు పాల్గొన్న సమావేశంలో చర్చల అనంతరం విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ జగ్జీవన్‌రామ్ ఈ నిర్ణయం ప్రకటించారు.

పార్లమెంటు బయట ప్రజాస్వామ్య కాంగ్రెసు ప్రత్యేక పక్షంగా కొనసాగగలదని, పార్లమెంటు భవనంలో మాత్రం అది జనతా పార్టీలో భాగంగా వ్యవహరించగలదని ఆయన వివరించారు.

75 నిమిషాలపాటు జరిగిన తన పార్టీ కార్యవర్గ సమావేశం అనంతరం శ్రీ జగ్జీవన్‌రామ్ ఈ నిర్ణయం ప్రకటించారు.

తన నివాస భవనం ఆవరణలో ఉదయం 10 గంటకు వేచియున్న తన అనుచరుల మధ్యనిలుచుని ఆయన ప్రసంగిస్తూ శ్రీ జయప్రకాశ్ అభిమతం మేరకు నిర్ణయం గైకొన్నట్టు హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

కార్యవర్గ సమావేశం నుంచి శ్రీ జగ్జీవన్‌రామ్ బయటకు రాగానే ఆవరణలో గుమిగూడిన అభిమానులు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేయగా, ప్రశాంతంగా ఉండి తాను చెప్పేది వినవలసిందిగా ఆయన విజ్ఞప్తిచేశారు.

ఆకలిదప్పులకు తావు లేకుండా, సర్వ ప్రజలు స్వేచ్ఛగా, ఆత్మగౌరవంతో మనగలిగే అవకాశాన్ని కల్పించే నవభారత నిర్మాణాన్ని అభిలషిస్తూ శ్రీ జయప్రకాశ్ కొత్త ఉద్యమాన్ని ప్రారంభించారని, ఆయన అభిమతం మేరకు తాను నిర్ణయాన్ని గైకొన్నానని ఆయన వివరించారు.

"శ్రీ జయప్రకాశ్ నా చిరకాల మిత్రుడు. ఆయన పట్ల నాకు అపారమైన గౌరవాదరాలున్నాయి." అని శ్రీ రామ్ వివరించారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడొక ప్రకటనచేస్తూ శ్రీ జయప్రకాశ్‌తో సంబంధాలు అత్యంత సన్నిహితమైనవని, ఆయనపట్ల తనకు కలభక్తి గౌరవాలు అనంతమైనవని అందువల్ల ఆయన మాట తనకు ఆదేశం వంటిదని వివరించారు.

"ఆయన దేశానికి చేసిన సేవ నుంచి ఎంతగానో అభ్యసించి అపార గౌరవాభిమానాలను వ్యక్తం చేస్తున్న ప్రజల అభిమతాన్ని దృష్టిలో వుంచుకొని, ఎటువంటి సంకోచాలులేకుండా, మంత్రివర్గంలో ఏ స్థానం, ఏ శాఖ ఇస్తారన్న ప్రసక్తి లేకుండా, నా సేవలను ప్రధాని మురార్జికి లభ్యం చేస్తున్నాను."

శ్రీ జయప్రకాశ్ అస్వస్థులుగా వున్నారని, ఆయన మూత్రకోశం సక్రమంగా పనిచేయని కారణంగా వైద్య సహాయంతో ఆయన రక్తాన్ని శుద్ధిచేయడం జరుగుతున్నదని శ్రీ జగ్జీవన్‌రామ్ వివరించారు.

ఆరోగ్యం క్షీణిస్తున్నా లెక్కచేయకుండా ఆయన జనహితంలోని ప్రతి అణువును దేశసేవకే ధారపోస్తున్నారు. ఆయన అడుగుజాడలలో నేను నడుస్తూ తిండి బట్ట కూడా లేకుండా అలమటించే కోట్లాదిసోదర భారతీయులకు సేవచేయాలనే తాను నిర్ణయించుకున్నానని. జయప్రకాశ్ కలలు కంటున్న నవభారత వర్షం వాస్తవరూపం ధరించడానికి తాను కృషి చేయాలనని ఆయన అన్నారు.

ప్రకటన పూర్తి పాఠం

శ్రీ జగ్జీవన్‌రాం ప్రకటన పూర్తి పాఠం

(మిగతా 3 వ పేజీలో)



ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ పదవీ స్వీకారం తర్వాత మొన్న న్యూఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొన్నప్పటి చిత్రం

లోకంతీరు

"శుక్రోజు పరీక్ష ఎలా రాశావు ప్యాసవుతావా ?"

"అంతా ఎన్నికల్లాగే. అన్ని పరీక్షలు అయిపోగానే చెప్పలేను !"

జగ్జీవన్‌రాం నిర్ణయం: జనతా పార్టీ హర్షం

న్యూఢిల్లీ, మార్చి 27— ప్రజాస్వామ్య కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ కేంద్ర మంత్రివర్గంలో చేరనున్నారని, ఈమేరకు ఆయన తన నిర్ణయాన్ని నేటి ఉదయం తనకు తెలియచేశారని ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడు జనతాపార్టీ పార్లమెంటరీపార్టీ సమావేశంలో హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

జనతా పార్టీ ప్రభుత్వాన్ని సమర్థించడానికి అలిండియా అన్నా డి. ఎం. కె. పార్టీ నిర్ణయించినట్టు కూడా ఈ సమావేశంలో ప్రధాని శ్రీ దేశాయ్ ప్రకటించారు.

పార్లమెంటరీ పార్టీ సమావేశానంతరం పార్టీ కార్యదర్శి శ్రీ ఎల్. కె. అద్వాని విలేకరులకు ఈ విషయాలు వెల్లడించి ప్రధాని ఈ రెండు నిర్ణయాలను పార్టీ సమావేశంలో ప్రకటించినప్పుడు సభ్యులు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారని అన్నారు.

ప్రభుత్వంలో ప్రజాస్వామ్య కాంగ్రెసు చేరడంవల్ల సభ్యులు ఆనందితో వున్నారని ఈ విషయంలో ఔన్నత్యం వారికి సహజంగా అందోళన కలిగించిందని శ్రీ అద్వాని అన్నారు. ఈ సమస్య సంతృప్తికరంగా పరిష్కారమైనందుకు సభ్యులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారని కూడా ఆయన వివరించారు.

జనతా పార్టీని బలపరచాలన్న అలిండియా అన్నా డి. ఎం. కె. నిర్ణయం కూడా సభ్యులకు ఆహ్లాదకరమైన ఆశ్చర్యాన్ని కలిగించిందని ఆయన వివరించారు.

సమావేశంలో ప్రధాని శ్రీ దేశాయ్ ప్రసంగిస్తూ, ప్రభుత్వనిర్వహణలో సభ్యులు చైతన్యవంతంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. గత కొందరోజుల సంఘటనలను శ్రీ దేశాయ్ సభ్యులకు వివరించి, ఎన్నికల సమయంలో ప్రజలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చడంలో వారి పూర్తి సహకారాన్ని ప్రధాని అర్థించి, ఎప్పుడైనా తనవద్దకు ఎప్పుడైనా రావచ్చునని అన్నారు.

పార్లమెంటరీ పార్టీ కార్యనిర్వాహక వర్గం ఎన్నికలు బహుశా మే నెలలో జరుగవచ్చునని, అంతవరకు తాత్కాలిక కార్యనిర్వాహకవర్గ సభ్యులను నియమించే అధికారాన్ని పార్టీ శ్రీ దేశాయ్‌కి అప్పగించిందని ఆయన అన్నారు.

వచ్చే పార్లమెంటు సమావేశాలు ప్రారంభమయ్యేలోగానే జనతా పార్టీలోని భాగస్వామ్యపక్షాలు నాయకూడిగా సమావేశమై ప్రత్యేక పార్టీలుగా రద్దయి, జనతా పార్టీలో విలీనం కావలసని, ఏకీకృత పార్టీ రూపొందే మహాసభలు మే నెలలో జరుగగలవని తెలుస్తున్నాయి. శ్రీయుతులు ప్రద్యుమ్న బాల్ (ఒరిస్సా), డాక్టర్ సుశీలా నయ్యర్ (యు. పి), ఉగ్రసేన్ (యు పి), ప్రభృతులు ప్రసంగించారు.

పార్టీ సభ్యులంతా తమ అభిప్రాయాలు వివరాలను ప్రకటించాలని డాక్టరు శ్రీ సుశీలా నయ్యర్ సూచించారు సమావేశంలో ప్రసంగించగలరని ఎదురుచూస్తున్న సభ్యులు అభ్యర్థించిన దృష్ట్యా సమావేశం మంగళవారం నాడు తిరిగి జరుగుతుంది.

శ్రీ జయప్రకాశ్ పరిస్థితి మెరుగుదల

బొంబాయి, మార్చి 27— శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతున్నది. రక్త శుద్ధి ప్రక్రియ జరపడానికి వీలుగా ఆయన ఎడమ కాలుకు నిన్న స్వల్ప శస్త్ర చికిత్స జరిపారు.

శ్రీ నారాయణ్ నిన్న రాత్రి బాగా నిద్రపోయారని, ఉల్లాసంగా వున్నారని ఇక్కడ జస్లోక్ ఆసుపత్రి అధికారులు తెలియజేశారు.

జయప్రకాశ్‌తో చంద్రశేఖర్ భేటీ

బొంబాయి, మార్చి 27— జనతా పార్టీ నాయకుడు శ్రీ చంద్రశేఖర్ నేటి ఉదయం ఇక్కడ జస్లోక్ ఆసుపత్రిలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో సమావేశం జరిపారు.

ఉభయ నాయకులు ఆరగంటసేపు చర్చలు జరిపినట్టు శ్రీ నారాయణ్ కార్యదర్శి శ్రీ అబ్రహాం "సమాచార్"కు తెలియజేశారు.

— ఈ చర్చల స్వభావాన్ని గురించి వెల్లడించడానికి శ్రీ అబ్రహాం నిరాకరించాడు.

ఫెర్నాండెజ్ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 27—మురార్జీ దేశాయ్ మంత్రివర్గంలో చేరాలని తాను కూడా నిర్ణయించుకున్నట్టు సోషలిస్టు నాయకుడు జార్జి ఫెర్నాండెజ్ నేడు ప్రకటించారు.

జయప్రకాశ్ అభిమతం మేరకు శ్రీ రాజ నారాయణ్ కూడా మంత్రివర్గంలో చేరనున్నట్టు నిన్ననే ప్రకటించారు.

జైలులో వుండగానే ముజఫర్‌పూర్ నియోజకవర్గం నుంచి బ్రహ్మాండమైనమెజారిటీతో లోకసభకు ఎన్నికైన ఫెర్నాండెజ్ ప్రభుత్వంలో ఉండాలని ఆయన మిత్రులు, అభిమానులు ఎంతగానో ఒత్తిడి తెచ్చిన ఫలితంగా ఆయన ఈనిర్ణయంగైకొన్నారు.

మొన్న శుక్రవారంనాడు నిర్దుదలైన మంత్రుల జాబితాలలో శ్రీ ఫెర్నాండెజ్ నేడు వున్నా నిన్న ప్రమాణస్వీకారానికి ఆయన హాజరు కాలేదు.

నిన్న సోషలిస్టు పార్టీ కార్యాలయంలో జయప్రకాశ్ అనుచరులైన పలువురుసోషలిస్టులు ఆయనను చుట్టుముట్టి మంత్రివర్గంలో చేరవలసిందిగా పట్టుబట్టారు.

శ్రీ ఫెర్నాండెజ్ నిందితుడుగావున్న బరోడా డైనమైట్ కేసును ప్రభుత్వం నిన్న ఉపసంహరించింది.

జనతా పార్టీ ప్రభుత్వానికి అన్నాడి. ఎమ్. కె. మద్దతు

న్యూఢిల్లీ, మార్చి 27—లోకసభలో 19 మంది సభ్యులు వున్న అలిండియా అన్నా డి. ఎం. కె. కేంద్రంలో జనతాపార్టీ ప్రభుత్వాన్ని బలపరచడానికి నిశ్చయించింది.

ఈ విషయాన్ని ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడిక్కడ జరిగిన జనతా పార్లమెంటరీ పార్టీసమావేశంలోప్రకటించారు.

పార్టీ సమావేశం తరువాత ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్.కె అద్వాని పత్రికా విలేకరులకు ఈ విషయాన్ని తెలియజేస్తూ అలిండియా అన్నా డి.ఎం.కె నిర్ణయంతమ పార్టీకి "అత్యంత సంతోషకరమైన ఆశ్చర్యాన్ని" కలిగించిందని చెప్పారు.

అలిండియా అన్నా డి ఎం. కె కాంగ్రెసుపార్టీలో కలసి ఎన్నికలలో పోటీ చేసింది.

అలిండియా అన్నా డి ఎం కె పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ ఎస్ డి. సోమసుందరం తన పత్రికా ప్రకటనలో ఇలా తెలియజేశారు:-

"శ్రీ మురార్జీ దేశాయ్, ఆయన ప్రభుత్వం తీసికొనగల అన్ని అభ్యుదయ చర్యలను మనఃపూర్వకంగా బలపరచవలసిందిగాను మా పార్టీ నాయకుడు శ్రీ ఎం జి. రామ్‌చంద్రన్ మాకు ఆదేశించారు. ఈ విషయాన్ని మేము ప్రధానికి తెలియచేశాము."

నేడు తమపార్టీ తరపున ఒక రాయబార వర్గం ప్రధానిని కలుసుకున్నప్పుడు ఆయనకు తమ మద్దతు నిర్ణయాన్ని వెల్లడించినట్టు శ్రీ సోమసుందరం తెలియ చేశారు. తమపార్టీ రాయబార వర్గానికి శ్రీ సోమసుందరం నాయకత్వం వహించారు.

ఈ రాయబారవర్గంలో శ్రీ ఎం. సి. జాకబ్, శ్రీ వి. వి. స్వామినాథన్ (రాజ్యసభ సభ్యులు), శ్రీ అలాడి అరుణ, శ్రీ పి. కన్నన్ (లోకసభ సభ్యులు) వున్నారు.

ఎం.జి.ఆర్. వ్యాఖ్య

మద్రాసు మార్చి 27— లోకసభలో 19 మంది సభ్యులలో కూడిన తమ పార్టీ శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం విషయంలో మారిదిగానే ప్రస్తుత ప్రభుత్వానికి కూడా "నిర్మాణాత్మక సహకారాన్ని" అందజేయగలదని అలిండియా అన్నాడి ఎం.కె ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.జి రామచంద్రన్ నేడు ప్రకటించారు.

తమ ప్రభుత్వంతో సహకరించడానికి అలిండియా అన్నా డి ఎం. కె. నిశ్చయించుకొన్నట్టు జనతాపార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడు చేసిన ఒక ప్రకటనను తన దృష్టికి తీసికొనిరాగా శ్రీ రామచంద్రన్ ఇట్టి వ్యాఖ్య చేశారు.

శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వం చేపట్టిన ఇరవై అంశాల కార్యక్రమంతో సహా వివిధ నిర్మాణాత్మకమైన ప్రగతిశీల చర్యలను తమ పార్టీ బలపరచిందని, రాజ్యాంగం 42వ సవరణలోని కొన్ని విభజనలతో సహా పెక్కు అంశాలపై తమ పార్టీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించడం కూడా జరిగిందని. అదే మాదిరిగా ప్రస్తుత ప్రభుత్వానికి కూడా "నిర్మాణాత్మక సహకారాన్ని" తమ పార్టీ అందజేయగలదని శ్రీ రామచంద్రన్ వివరించారు.

ఆర్.ఎస్.ఎస్.కు ఆచార్య వినోబా సలహా

నాగపూర్, మార్చి 27— రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ప్రధాననాయకుడు శ్రీ దేవరస్ నిన్న తనను కలుసుకున్నప్పుడు ఆచార్య వినోబాభావే ఆయనతో మాట్లాడుతూ రాజకీయాలప్రవేశంతో సంఘ కార్యకలాపాలు కలుషితం కాకుండా శ్రద్ధ వహించవలసిందిగా సలహా విచ్చారు.

శ్రీ దేవరస్ అరగంటసేపు వినోబాతో చర్చలు జరిపారు. వచ్చే నెలలో ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తల సమావేశం జరుగగలదని అయిన వినోబాకు తెలియజేసి ఆయన సందేశాన్ని కోరగా వినోబా ఈ సలహా ఇచ్చారు.

దానికి శ్రీ దేవరస్ జవాబిస్తూ తాను కూడా ఇదే అభిప్రాయాన్ని బహిరంగంగా ప్రకటిస్తున్నానని, రాజకీయాల ప్రాధాన్యాన్ని ఎవరూ కాదనజాలరని, అయితే సంఘసేవ స్థానం రాజకీయాలకంటె ఉన్నతమైనదని అన్నారు.

తాత్కాలిక బడ్జెట్‌కు తుది మెరుగులు

న్యూఢిల్లీ, మార్చి 27—ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ నేడు తాత్కాలిక బడ్జెట్ తుది మెరుగులు దిద్దారు.

ఈ బడ్జెట్‌ను రేపు పార్లమెంటులో ప్రతిపాదిస్తారు.

ఆర్థిక శాఖ, రెవెన్యూ, బ్యాంకింగు వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులతో పటేల్ చర్చలు జరిపారు. రాష్ట్రపతి పాలన అమలులో వున్న తమిళనాడు, నాగాలాండ్, పుదుచ్చేరిలకు తాత్కాలిక బడ్జెట్టులను కూడా నేటి చర్చలలో ఖరారు చేయడం జరిగింది.

కలకత్తా, మార్చి 26—పశ్చిమ బెంగాల్ హోం మంత్రి శ్రీ తరుణ్ కాంతిఘోష్ రాజీనామాను రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎ ఎల్. దయాన్ మొన్న ఆమోదించారు.

ఖచ్చితమైన అలీన విధానం అనుసరణకు అవకాశాలు

ఇండియాలో మార్పులపై 'వాషింగ్టన్ పోస్ట్' వ్యాఖ్య

న్యూయార్క్, మార్చి 27— తనను అధికారంలోనికి తెచ్చిన ప్రజాస్వామ్య శక్తులను శ్రీ దేశాయ్ ఏ విధంగా సంతృప్తి పరచగలరన్న విషయాన్ని ఇకపై శ్రద్ధగా పరిశీలించవలసి వుంటుందని వాషింగ్టన్ పోస్టు పత్రిక నిన్న వ్యాఖ్యానించింది.

శ్రీ దేశాయ్ ఎన్నికపై ఈ పత్రిక సంపాదకీయంవ్రాస్తూ శ్రీ దేశాయ్‌కి విశేషమైన రాజకీయానుభవం వున్నదని, అధునిక రాజకీయవేత్తలలోని మెరుగులు ఆయనలో లోపించినా, ఆయన క్రమ శిక్షణ, సైద్ధాంతిక విశ్వాసాలు ఆయనకు, దేశానికి కూడా ఉపకరించగలవని ఈ పత్రిక పేర్కొన్నది.

శ్రీ దేశాయ్ పూర్వ చరిత్ర, ఇండియా లోని పరిస్థితుల దృష్ట్యా చూస్తే ఆయన విజమైన అలీన విధానాన్ని అనుసరించగలరని మాదనగా గోచరిస్తున్నదని ఈ పత్రిక పేర్కొన్నది.

ఇండియా, అమెరికా సంబంధాలను సరిశీలిస్తే పోషక-పోషిత సంబంధాలను పెంపొందించడానికి ప్రయత్నించడం ఉభయ దేశాల ప్రయోజనాల దృష్ట్యా వాంఛనీయంకాదని తేలిపోయినదని. ఇటువంటి సంబంధాలు భారతీయులతో ఎవగింపు కలిగిస్తాయని, అటువంటి ఎవగింపు అమెరికన్‌లో వ్యతిరేకతను సృష్టిస్తున్నదని, అందువల్ల ఆ రకం సంబంధాలను ఇకపై ఆశ్చర్యం లేదని ఈ పత్రిక వ్యాఖ్యానించింది.

తనను ఏదో ప్రత్యేకతతో చూడాలని కాని, సహాయం విషయంలో కూడా ప్రత్యేకతను చూపాలని కాని ఇండియా కోరడం లేదని, తనకు సముచిత గౌరవం, తన అభిప్రాయాలకు పరిగణన, అంతర్జాతీయ వేదికల సంస్థలలో ఇండియా ప్రవేశాన్ని పరిమితంచేయడానికి అమెరికా సాగిస్తున్న యత్నాల విలువుదలవంటి వాటినే ఇండియా అభిలషిస్తున్నదని ఈ పత్రిక పేర్కొన్నది.

అటు ప్రయోగాలనుగురించి శ్రీ దేశాయ్ చేసిన ప్రకటనను ఈ పత్రిక ప్రస్తావించి ఈ విషయంలో ఇండియా ఏ విధానాన్ని అనుసరించేది తెలుసుకొనాలంటే వేచి చూడడం అవసరమని పేర్కొన్నది.

శ్రీ దేశాయ్‌కి బ్రిటిష్ ప్రధాని కెలహాన్ అభినందన

న్యూఢిల్లీ, మార్చి 27—భారత ప్రధాని పదవిని స్వీకరించిన శ్రీ మురార్జీదేశాయ్‌ని అభినందిస్తూ బ్రిటిష్ ప్రధాని కెలహాన్ ఒక సందేశం పంపారు.

భారత ప్రజలకు యావజ్జీవితం చేసిన సేవల ఫలితంగా ఈ పదవిని ఆయన అధిష్ఠించడం జరిగిందని కెలహాన్ అభివర్ణించారు.

ఉభయ దేశాల ఆర్థిక మంత్రులుగా తాము జరిపిన సమావేశాలను కెలహాన్ ప్రస్తావించి, ఇండియా, బ్రిటన్ల మధ్య మైత్రి పూర్వక సంబంధాలున్నాయని, అనేక ప్రపంచ సమస్యల విషయంలో మరింత సన్నిహిత సహకారానికి అవకాశాలున్నాయని ఆయన అన్నారు.

శ్రీమతి ఇందిర సేవలకు కెలహాన్ ప్రశంస

భారత ప్రధానిగా 11 సంవత్సరాలపాటు గురుతర కార్యాలను సమర్థంగా నిర్వహించి, పదవీ విరమణచేసిన సందర్భంలో శ్రీమతి ఇందిరా గాంధికి కూడా బ్రిటిష్ ప్రధాని శుభాకాంక్షలు తెలియజేశారు. భారత దేశం అభివృద్ధిపట్ల ఇకపై కూడా బ్రిటిష్ ప్రజలు తమ ప్రత్యేక శ్రద్ధను కొనసాగించగలరని ఆయన వివరించారు.

నేపాల్ పత్రిక వ్యాఖ్య

ఖట్మండూ మార్చి 27— శ్రీ దేశాయ్ భారత ప్రధాని పదవిని స్వీకరించడంతో ఇండియా నేపాల్‌ల మధ్య మరింత సన్నిహితమైన, అర్థవంతమైన సంబంధాలు పెంపొందే సూచనాధ్యాయం ప్రారంభం కాగలదన్న ఆకాంక్షను అధికార నేపాలీ దినపత్రిక "రైజింగ్ నేపాల్" వ్యాఖ్యానించింది.

భారతదేశం విజమైన అలీనవిధానాన్ని అనుసరిస్తూ, అన్ని దేశాలతో మైత్రీపూర్వక సంబంధాలు పెంపొందించుకొనగలదన్న శ్రీ దేశాయ్ వివరణ పట్ల ఈ పత్రిక హర్షం వ్యక్తం చేసింది.

విదేశీ ఆత్యయిక స్థితి రద్దు

న్యూఢిల్లీ, మార్చి 27— విదేశీ ప్రమాదం దృష్ట్యా ఇంతకు పూర్వం విధించిన ఆత్యయిక స్థితిని నేడు ఇండియా ప్రభుత్వం రద్దు చేసింది.

బంగ్లాదేశ్ సంక్షోభం దృష్ట్యా 1971 డిసెంబరు మూడవ తేదీన విదేశీ ఆత్యయిక స్థితిని విధించారు.

క్రిందటి సోమవారంనాడు పదవీ విరమణ చేయబోయే ముందు శ్రీమతి ఇందిరా గాంధి 1971 జూన్ 25వ తేదీన ప్రకటించిన దేశీయ ఆత్యయిక స్థితిని రద్దు చేశారు.

నేటి ఉత్తరువుతో దేశంలో ఆత్యయిక స్థితి పూర్తిగా రద్దు అయింది.

కర్ణాటక ప్రభుత్వం కొత్త బడ్జెట్‌లో దుర్భిక్ష నివారణ కార్యక్రమాలకు సాధారణమైన ప్రణాళిక కేటాయింపు కాకుండా ఏడుకోట్లను అదనంగా కేటాయించినట్టు బెంగుళూరువార్త.

పదవీ విరమణకు షేక్ అబ్దుల్లా నిర్ణయం

—అసెంబ్లీ రద్దుకై గవర్నరుకు సిఫార్సు

జమ్మూ, మార్చి 27— తాను ఎదనుంచి వైదొలగాలని నిర్ణయించినట్టు కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా నేడు ప్రకటించారు. ప్రస్తుతం బొంబాయిలోని జస్లోక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ జయప్రకాశ్‌కు ఇచ్చిన టెలిగ్రాములో ఆయన ఈ విధంగా పేర్కొన్నారు.

"రాష్ట్ర అసెంబ్లీని రద్దుచేయవలసిందిగా రాష్ట్ర గవర్నరుకు సలహా ఇచ్చాను. త్వరలో ఆయన ఎన్నికలుజరుపగలరని ఆశిస్తున్నాను

నేను పదవీ బాధ్యతనుంచి నేటినుంచి వైదొంగుతున్నాను."

శ్రీ వి. బి. రాజు వివరణ

న్యూఢిల్లీ, మార్చి 27—జమ్మూ-కాశ్మీర్ అసెంబ్లీని రద్దుచేయవలసిందిగా గవర్నర్‌కు సలహా ఇచ్చే హక్కు ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లాకు ఎక్కడిదని అఖిల భారత కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు విన్నవారిని ప్రశ్నించారు.

ఇక్కడ ఆదరాబాదరాగా ఏర్పాటైన పత్రికా విలేకరుల సమావేశంలో శ్రీ రాజు మాట్లాడుతూ అసెంబ్లీలో మెజారిటీ సమర్థన లేనందున ముఖ్యమంత్రిగా గవర్నర్‌కు సలహా ఇచ్చే హక్కు షేక్ అబ్దుల్లాకు లేదని స్పష్టం చేశారు.

ఈ వాస్తవాన్ని గవర్నర్ దృష్టికి తీసికొని వెళ్ళినట్లు కూడా శ్రీ రాజు చెప్పారు. కాంగ్రెసు పార్టీ సమర్థన వున్నంతవరకు మాత్రమే షేక్ ప్రభుత్వం చట్టసమ్మతిని

(మిగతా 3 వ పేజీలో)

దేశాయ్ ప్రభుత్వానికి పరిపూర్ణమైన మద్దతు

—తన వైఖరిపై జార్జి ఫెర్నాండెజ్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 27— కేంద్రంలో అధికారం స్వీకరించిన జనతాపార్టీ మంత్రివర్గానికి ఎటువంటి ప్రమాదంలేదని, దానిని కూలద్రోసే ప్రయత్నాలు ఎవరు జరిపినా తాను సహించబోమని జార్జి ఫెర్నాండెజ్ నిన్న స్పష్టంచేశారు.

నిన్న సోషలిస్టుపార్టీ కార్యాలయంవద్ద చేరి, నూతన ప్రభుత్వంపట్ల తన వైఖరిని వివరించి చేయవలసిందిగా కోరిన ప్రదర్శకుల నుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ జనతా పార్టీకి శ్రీ దేశాయ్ నాయకులని, ఆయన మంత్రివర్గం ఎటువంటి అవరోధాలు లేకుండా పనిచేయగలదని వివరించారు.

"శ్రీ దేశాయ్ మా నాయకుడు. ఆయన మమ్మల్ని సమస్యాత్మకంగా నడుపుతున్నారు. నాయకత్వం విషయంలో ఎటువంటి వివాదంలేదు. అంటూ శ్రీ ఫెర్నాండెజ్ స్పష్టీకరించినప్పుడు ప్రదర్శకులు హర్షధ్వానాలు చేశారు.

శ్రీ ఫెర్నాండెజ్ మంత్రివర్గంలో చేరాలని ఈప్రదర్శకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేసి, నేటి ఉదయం ఎండుకు ప్రమాణం స్వీకరించలేదో వివరించవలసిందిగా కోరారు.

సంఘంలో ఎవరికి ఎటువంటి అన్యాయాలు జరిగినా వాటికి వ్యతిరేకంగా పోరాటం సాగించడమే తన ఆశయమని. అటువంటి పరిస్థితిలో తాను మంత్రిపదవిని స్వీకరించకుండా బయటనే ఉండడంవల్ల ఎక్కువ ప్రయోజనం కలుగగలదని భావిస్తున్నానని శ్రీ ఫెర్నాండెజ్ వివరించాడు.

నిన్నరాత్రి తన పేరును మంత్రుల జాబితాలో చేర్చినప్పుడే తాను మంత్రివర్గంలో చేరదలచుకొనలేదని స్పష్టం చేశానని, తన పేరును జాబితాలో చేర్చడాన్ని ప్రతిఘటించానని ఫెర్నాండెజ్ వివరించాడు.

ప్రభుత్వ యాజమాన్యానగల వల్లవన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ కార్మికుల సమ్మె మార్చి 27 వ తేదీన పడుగా మూడవ రోజున కూడా కొనసాగినట్టు మద్రాసు వార్త.

ప్రభుత్వ యాజమాన్యానగల వల్లవన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ కార్మికుల సమ్మె

మార్చి 27 వ తేదీన పడుగా మూడవ రోజున కూడా కొనసాగినట్టు మద్రాసు వార్త.



ఆదర్శప్రాయంగా నడుస్తున్న సింగరేణి గనుల సంస్థ

దక్షిణాదిలోని బొగ్గు గనులలో "సింగరేణి కాలరీస్" ప్రధానమైనది. దేశావసరాలకు అనుగుణంగా అభివృద్ధిచెందుతున్న ఈ సంస్థ అయిదవ పంచవర్ష ప్రణాళికాంతంనాటికి ఉత్పత్తిని ఏడాదికి కోటి టన్నుల స్థాయికి, అరవ ప్రణాళికాంతంనాటికి 160 నుంచి 180 లక్షల టన్నుల స్థాయికి పెంచాలని సంకల్పించింది. ఈ ఉత్పత్తి లక్ష్యాల పెంపు ఫలితంగా ఈ సంస్థలో ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. ప్రస్తుతం 52 వేలు ఉన్న సిబ్బంది సంఖ్య అయిదవ ప్రణాళికాంతం నాటికి 60 వేల స్థాయికి పెరగగలదని అంచనా వేయడం జరిగింది. అంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని సహాయిస్తే ఇంతమందికి ఉపాధికలిస్తున్న సంస్థ రాష్ట్రంలో మరొకటి లేదు.

అరవ ప్రణాళికకు పన్నాహకార్యంగా కాలరీస్ యాజమాన్యం కొత్త గనుల అన్వేషణ, త్రవ్వకం కార్యక్రమాలను చురుకుగా సాగిస్తున్నది. 1976లో బొగ్గు ఉత్పత్తిలో ఈ సంస్థ 10.6 శాతం అభివృద్ధిని సాధించింది. 1975లో బొగ్గు ఉత్పత్తి 71.73 లక్షల టన్నులు కాగా, 1976లో ఉత్పత్తి 79.36 లక్షల టన్నులకు పెరిగింది. ఈ ప్రణాళిక ప్రారంభంలో ఈ సంస్థ 25 గనులలో త్రవ్వకం జరిగిస్తున్నది. ప్రణాళికాంతంనాటికి త్రవ్వకం జరిగే గనుల సంఖ్య 35కి పెరుగుతుంది.

దక్షిణాఫ్రికా తర్వాత అంత పొడగా బొగ్గు ఉత్పత్తి చేస్తున్నసంస్థ సింగరేణి మాత్రమే అనే విషయం గమనార్హం. ప్రస్తుతం బొగ్గు త్రవ్వకాలు జరుగుతున్న వివిధ ప్రాంతాలలో త్రవ్విన బొగ్గును, టిప్పుకులలో శుద్ధిచేసే కర్మాగారాలకు రవాణా చేయడం జరుగుతున్నది. ఈ టిప్పుకుల రవాణా పద్ధతికి బదులు రైల్వే మార్గం నిర్మించడానికి గల అవకాశాలను పరిశీలించి, దాని సాధ్యాసాధ్యాలను గురించి ఈ సంస్థ పరిశీలనలు జరుపుతున్నది.

తలసరి ఉత్పత్తి విషయంలో కూడా ఈ సంస్థ రికార్డులను సృష్టించింది. ఈ సంస్థలో 20 టన్నుల మేరకు తలసరి బొగ్గు దిగుడి కనిపిస్తున్నది. గనుల త్రవ్వకంలో జరుపుతున్న వివిధ విధానాల అమలుపరచడం, గనుల పునర్నిర్మాణం, త్రవ్వకాల కేంద్రీకరణ వంటి ప్రక్రియల ఫలితంగా ఈ లక్ష్యం దిగుబడి రేటు సాధ్యమైంది.

కార్మిక సంక్షేమం

గని కార్మికుల సంక్షేమం విషయంలో కూడా ఈ సంస్థ ప్రశంసనీయమైన ప్రగతిని సాధించింది. కార్మిక సంక్షేమం విషయంలో ఈ సంస్థ రూపొందించిన విధానాలను, పథకాలను అనేక ఇతర సంస్థలు అనుసరించడం కూడా జరిగింది. అంతే కాక ఇటువంటివాటిలో కొన్నింటిని కేంద్ర ప్రభుత్వం ఆమోదించి, అన్నిగనుల సంస్థలు అమలుచేయాలని నిర్ణయించడం కూడా జరిగింది.

ఏ కార్మికుడైనా ఉద్యోగంలో వుండగా మరణిస్తే ఆ వ్యక్తి సంతానంలో మైనారిటీ తీరిన వారికి ఈ సంస్థ వెంటనే ఉద్యోగం కల్పిస్తుంది. మరణించిన కార్మికుని సంతానంలో మైనారిటీ తీరినవాడు లేని పక్షంలో ఆ కుటుంబంలోనివారికి, పిల్లలకు వృత్తి విద్యా కేంద్రాలలో శిక్షణఇవ్వడం జరుగుతున్నది మరణించిన లేదా అంగవైకల్యం పొందిన కార్మికుల పిల్లలకు ఉచిత విద్యా బోధన సౌకర్యాలను కూడా ఈ సంస్థ కల్పిస్తున్నది.

భూగర్భంలోని గనులలో పనిచేస్తున్న వారికి ఉచితంగా మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించడానికి ప్రారంభించిన పథకం విజయవంతంగా అమలుజరిగిన ఫలితంగా, ఈ సంస్థలోని అన్నిడివిజన్‌లకు దీనిని విస్తరించడం జరిగింది ఈ సంస్థ గనుల ప్రాంతా లన్నింటిలోను సువ్యవస్థితమైన క్యాంటీన్లు పనిచేస్తున్నాయి.

రామగుండంలోని గోదావరిఖని ప్రాంతంలోని కార్మికుల "రిక్రియేషన్ క్లబ్"లో ఏర్పాటుచేసిన "తీత కొలను" కార్మికుల సంతృప్తిని చూరగొన్నది. ఇటువంటి ఏర్పాటు మన దేశపు గని ప్రాంతాలలో ఇదే ప్రథమం.

అప్రెంటిస్ పథకం అమలు

కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన అప్రెంటిస్ పథకాన్ని ఈ సంస్థ పూర్తిగా అమలు జరుపుతున్నది 1976 లో 9991 మందిని సంస్థ సర్వీసులో చేర్చుకోవడం జరిగింది ఈ సంస్థ ప్రారంభించిన అయిదు హైస్కూళ్ళలో ప్రస్తుతం 2,069 మంది విద్యార్థులు వున్నారు. వీటిలో సిబ్బంది సంఖ్య 106 అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా కొత్తగూడెంలో మహిళల కై ఒక ప్రత్యేక కళాశాలను ఈ సంస్థ స్థాపించింది.

కొత్తగూడెంలో పారిశ్రామిక శిక్షణ సంస్థ, గవిశిక్షణ సంస్థలు ఏర్పాటుచేయడం జరిగింది. కొత్తగూడెంలో భూ వైజ్ఞానిక శాస్త్రాలను బోధించే పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాన్నికూడా ఏర్పాటు చేశారు. గనుల శాస్త్రంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న బి.ఇ. కోర్సులో మొదటి, రెండు సంవత్సరాల శిక్షణను కొత్తగూడెంకు మార్చడం జరిగింది. క్రమంగా మొత్తం కోర్సును ఇక్కడకు మార్చడం జరుగుతుంది.

కార్మికులలో అధికోత్పత్తిమన స్పర్థాన్ని పెంపొందించడానికి ఈ సంస్థ అనేక ప్రోత్సాహక పథకాలను అమలుజరుపుతున్నది. ఈ పథకాలు అధికోత్పత్తి పాదనకే కాక, కార్మికులలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి కూడా ఎంతగానో తోడ్పడ్డాయి.

కుటుంబనియంత్రణ కార్యక్రమాల అమలుకు కూడా ఈసంస్థ చర్యలను గైకొంటున్నది. 1975-76లో ఈ గనుల ప్రాంతంలో 2,684 కుటుంబనియంత్రణ శస్త్ర చికిత్సలు జరిగాయి. 1976-77లో ఇంతవరకు 2,484 మందికి ఈ చికిత్సలు జరిగాయి.

ఈ సంస్థ అమలుచేస్తున్న అడ్వాన్సుల పథకం కూడా సిబ్బంది ప్రయోజనాలను చూరగొన్నది. ప్రమాదాలకు గురైన వారికి భీమా సౌలభ్యం నిమిత్తం అమలుజరుగుతున్న "జనతా పర్సనల్ యాక్సిడెంటు ఇన్సూరెన్స్" పథకం క్రింద ప్రీమియం లుగా చెల్లించడానికి యాజమాన్యం కార్మికులకు 12 రూపాయలు అడ్వాన్సు ఇచ్చే ఏర్పాటు చేసింది.

కార్మికులకు, ఇతర సిబ్బందికి నిత్యజీవితావసరాలు సరియైన ధరలకు లభ్యం అయ్యేలా చూసి, మధ్య దళారీల దోపిడికి అస్కారం లేకుండా చేసే నిమిత్తం ఏర్పాటు చేసిన "వినియోగదారుల సహకార సంఘం" సంతృప్తికరంగా పనిచేస్తూ సిబ్బంది అవసరాలను తీర్చగలుగుతున్నది.

కార్మికులలో విద్యావ్యాప్తికి ఉద్దేశించిన పథకాల అమలుపట్ల కూడా సంస్థ శ్రద్ధవహిస్తున్నది. ఒకవైపున అధికోత్పత్తితో దానితోపాటు కార్మిక సంక్షేమానికి జరుగుతున్న ద్విముఖ కృషి ఈ సంస్థ గణనీయమైన ఫలితాలను సాధించడానికి దోహదం చేస్తున్నది.

కార్మికులు తట్టలలో బొగ్గు నింపుకుని తీసుకువెడుతున్న దృశ్యం

రామగుండంవద్ద బొగ్గుగని కార్మికుల కోసం నిర్మించిన ఈత కొలను

చిత్రసీమ

"కృష్ణవేణి" నిర్మాతలు అందిస్తున్న "చిలకమ్మ చెప్పింది"

గతంలో 'కృష్ణవేణి' వంటి ఉత్తమ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకలోకానికి అందించిన ఉత్తమాభిరుచిగల నిర్మాత డా చేగొండి హరిదాసు, చలసాని గోపి-ప్రస్తుతం గోపీకృష్ణ ఇంటర్నేషనల్ పతాకం క్రింద నిర్మిస్తున్న 'చిలకమ్మ చెప్పింది' చిత్రం-ద్వితీయ షెడ్యూల్ ఈ నెల 15 నుంచి ప్రారంభమైంది. పూర్తి అవుట్ డోర్‌లో పాలకొల్లు సమీపంలో లంకల కోడేరు, దొడ్డివల్ల మున్నగు ప్రాంతాలలో నిర్మింపబడుతున్న ఈ చిత్రం తొలి షెడ్యూల్‌లో శ్రీప్రియ మీద ఒక పాటను, సంగీత, రజనీకాంత్‌ల మీద మరో పాటను దర్శకుడు ఈరంకి శర్మ చిత్రీకరించారు.

ప్రముఖ దర్శకుడు కె. బాలచందర్ కథ, దర్శకత్వ పర్యవేక్షణంతో రూపుదిద్దుకుంటున్న 'చిలకమ్మచెప్పింది' చిత్రం పెద్దలే కోరుకునే లక్షలాది ప్రేక్షకులకు కమనీయ కామన అని చెప్పవచ్చు! గత ఏడాది ఉత్తమ ఛాయా గ్రాహకుడుగా [జాతీయ స్థాయిలో] ఎన్నికైన బి. యస్. లోకనాథ్ ఈ చిత్రానికి ఛాయాగ్రహ దర్శకుడుగా పని చేయడం మరో విశేషం!

కొత్త, పాతతారల మేలికలయికలో రూపొందుతున్న ఈ చిత్రానికి గణేశ్ పాత్రో సంభాషణలు, ఎం. ఎస్. విశ్వనాథ్ సంగీతం, కిట్టూ కూర్పు సమకూర్చుతున్నారు. త్వరలో ఈ చిత్రం లక్ష్మీ ఫిలిమ్స్ ద్వారా విడుదల కానున్నది.

—మిక్కిలినేని జగదీష్‌బాబు

'చిలకమ్మ చెప్పింది'లో శ్రీప్రియ



విజయవాడ ఎగ్జిబిషన్‌లో పిల్లల రైలు

విజ్ఞాన, వినోద కేంద్రంగా విజయవాడ ఎగ్జిబిషన్

నేటి రోజులలో విజయవాడలో జరుగుతున్న ఎగ్జిబిషన్ పట్టణ పౌరులకేకాక, పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా సాయంత్రపు కాలక్షేపంగాను, షాపింగ్ సెంటర్‌గాను పని చేస్తున్నది. సినిమా తప్ప వేరొక వినోద సాధనం లేని విజయవాడలో విశాలమైన ఎగ్జిబిషన్ మైదానం వేలాది ప్రజానీకానికి నిత్యం శరణ్యం అవుతున్నది.

పావలాపెట్టి టిక్కెట్టుకొని లోపలకు ప్రవేశించగానే మైకుల్లో ప్రకటనలు ప్రేలిపోయే బూరల చప్పుళ్ళు, విటిల్స్ మోతలు, మిసిరైలు కూతలు, పిల్లల కేరింతలు అన్నీ కలగలిపి వినిపిస్తాయి.

ఒకటికి రెండు జెయింట్ వీల్స్, జంతువులు, నాట్యం చేసే బొమ్మలు, వీటన్నిటికి తోడు పిల్లల రైలు కూడ ప్రవేశపెట్టడంతో ఈ ఏడాది విజయవాడ ఎగ్జిబిషన్ "కార్నివాల్" రూపాన్ని సంతరించుకున్నది.

క్రితం సంవత్సరం కంటె ఈ ఏడాది ఎగ్జిబిషన్‌లో స్టాల్స్ పెరిగాయి. ఈ సంవత్సరం ఏర్పాటు చేసిన 700 స్టాల్స్‌లో 200 స్టాల్స్ పట్టే విస్తీర్ణంలో వివిధ ప్రభుత్వం శాఖలు తమ కార్యక్రమాలను వివరించే ప్రయత్నం చేశాయి.

భారత ఆహార సంస్థ, పీడ్డా పబ్లిసిటీ, పౌష్టికాహార ప్రాముఖ్యం తెలిపే పెవిలియన్‌లు ప్రత్యేకమంగా ఎగ్జిబిషన్‌లో ఏర్పాటుచేయడం జరిగింది. నేటి ఆంధ్రాన్నికి కూడా స్టాల్స్ ఏర్పాటు చేశాయి.

రాష్ట్ర ప్రభుత్వం తరపున పాయదేవాలయాలు, మత్స్య శాఖ, పశుసంవర్ధక, సమాచార శాఖ విద్యుచ్ఛక్తి సంస్థ ప్రతి ఏటావలె ఈసారి కూడా స్టాల్స్ ఏర్పాటు చేశాయి.

మునిసిపాలిటీ పెద్ద పెవిలియన్ ఏర్పాటు చేసింది. క్రితం సంవత్సరం బహుమతి పొందిన మునిసిపాలిటీ ఈ ఏడాది కూడా పట్టణ పారిశుద్ధ్యం, మురికివేటల నిర్మూలన గురించి ఫోటోలు, ఛార్టులు, ఇతర సమాచారాలను పెద్దఎత్తున ఏర్పాటుచేసింది. అయా ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధి, ఇండ్ల నిర్మాణం, మురికివాడల నిర్మూలన పథకాలను, ఫొటోలను ప్రదర్శించారు.

ఎగ్జిబిషన్ సొసైటీ సొంతంగా ఏర్పాటు చేసిన లక్ష్య నిర్మాణాల ప్రదర్శన కాల ఒకటి చెప్పుకోదగినది. ఇందులో 100 శాతానికి పైగా యూనిట్‌లు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి. సబ్సిడీలు లేని అయిల్ ఇంజన్‌లను బాగా ఆకర్షిస్తున్న మొదటిది రోడ్డు రవాణాసంస్థ. ఆ తర్వాత అటవీశాఖ. క్రితం సంవత్సరంఅంతటి ఆకర్షణీయంగా లేనప్పటికీ, ఈ సంవత్సరంకూడా అటవీశాఖ పశువు జంతువులను (రెండు నెమళ్ళు, ఒక కొండచిలువ కొన్ని అడవి పిల్లులు) పెవిలియన్‌లో వుంచడంతో ప్రజలు ఆకర్షితులు వెళ్ళడానికి క్యూలో నిల్చుంటున్నారు.

అయితే అతి పెద్ద క్యూ ఎప్పుడు చూసినా తరగకుండాఆర్ టి సి స్టాల్‌వద్దనుంటున్నది వివిధ రంగులలో కనిపించే గాంధీబొమ్మ లేనప్పటికీ, బస్సుల ప్రయాణం. అందంగా అమర్చిన పరికరాలు, ఓనాడాలు, పీతి వాక్యాలు పెద్దవారిని ఆకర్షిస్తున్నాయి. క్రేడ్లతో ప్రదర్శిస్తే ప్రజలను ఆకర్షించవచ్చునని ఈ స్టాల్ ఋజువు చేస్తున్నది.

వ్యవసాయశాఖ స్టాల్ ముందు పెంచిన కూరగాయల పాదులు మిసి సూపర్‌బజారు ఆకర్షణీయంగా వున్నాయి. మత్స్యశాఖ అద్దాల అలమరలలో వివిధరకాల చేపలను ప్రదర్శించింది.

ఇక బందరు రోడ్డు వైపు పూర్తిగా చీరెలు, వస్త్రాల దుకాణాలు. ఉత్తరపు వైపు వరుస పూర్తిగా ఫ్యాన్సీ తదితర పరికరాల దుకాణాలు, మధ్య మధ్య తినుబండారాల విడిదిలు ఇవన్నీ స్త్రీలకు, పిల్లలకు మంచి ఆసక్తి కలిగించే అంశాలు.

ఈ సంవత్సరం ఎగ్జిబిషన్‌లో ప్రత్యేకంగా కనిపించే అంశాలు పిల్లలరైలు. ఆ తర్వాత సాంస్కృతిక, క్రీడాకార్యక్రమాలు. పిల్లల రైలును దాదాపు 60 వేల రూపాయల వ్యయంతో ఎగ్జిబిషన్ సొసైటీ సొంతంగొన్నది ఇందులో మూడువందల ఈ ఏడాదే ఆదాయంగావస్తుందని అంచనా. అరుపెట్టెలుగల ఈ డీసెల్ ఇంజన్ మినీ క్రైయిన్ ఎగ్జిబిషన్‌లో ఒక చుట్టు తిరిగే సంక్షిప్త పర్యటన జరిపినట్లే పిల్లల రైలు బాగా విజయవంతమయింది.

ఈ ఏడాది ప్రత్యేకంగా స్టేడియం ఒకదానిని ఎగ్జిబిషన్ ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది. కబడ్డీ, వాలీబాల్, శరీర సౌష్టవంపోటీలను ఏర్పాటు చేయడం జరిగింది. వీటిలో పాల్గొనే వారికి ప్రయోజనంతోపాటు ప్రేక్షకులకు మంచి వినోద సాధనంగా కూడ ఇది దుజావయింది.

ఇదికాక రోజూ నాటకమో, నాటికో

(మిగతా 4వ పేజీలో)

విజయవాడ ఎగ్జిబిషన్‌లో జైంట్ వీల్

కాకినాడ ఓడరేవు అభివృద్ధి పథకాలు



రామగుండంలో త్రవ్వకం జరుగుతున్న బొగ్గు గని దృశ్యం

మన రాష్ట్రంలో వెయ్యి కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతం కలదు. ఈ తీరం పొడవునా వివిధ జిల్లాలలో ఏడు చిన్న ఓడరేవులు వున్నాయి. అవి శ్రీకాకుళం జిల్లాలోని కళింగపట్నం, విశాఖపట్నం లోని భీమునిపట్నం, తూర్పు గోదావరి జిల్లాలోని కాకినాడ, పశ్చిమగోదావరిజిల్లాలోని నరసాపురం, కృష్ణాజిల్లాలోని మచిలీపట్నం, ప్రకాశం జిల్లాలోని ఓడరేవు నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం.

వీటన్నింటిలోను కాకినాడ రేవు నుంచి మాత్రమే అధికంగా వర్తక వ్యాపారాలు సాగుతున్నాయి. మిగతా రేవులను అభివృద్ధి పరచడానికి కూడా ప్రభుత్వం కృషి చేస్తున్నది.

కాకినాడ రేవు ప్రత్యేకత

మనదేశపు తూర్పుకోస్తా వున్న రేవులన్నిటిలోనూ కాకినాడ రేవు మిక్కిలి ప్రమాదరహితమయినది. ప్రకృతి సిద్ధమయినదిని 180 సంవత్సరాల క్రితమే బ్రిటిష్ నౌకాధికారులు గుర్తించడం జరిగింది.

ఈ రేవుకు తూర్పుగా 16 కిలోమీటర్ల పొడవుగల "హోప్" దీవి ఒకటి వుంది. ఈ దీవి ఒక పెద్ద ఇసుక దిబ్బ. ఈ దిబ్బరేవుకు వరప్రసాదం లాంటిది. ఈ రేవు అంత కాకిడి లేకుండా చేస్తుంది. అందువల్ల ఈ రేవులోకి ఓడలు నిరంతరం రావడానికి వీలు చిక్కుతోంది.

ఈ రేవుద్వారా జరిగే వ్యాపార మంతా విదేశీ వ్యాపారమే. గత సంవత్సరం ఈ రేవుద్వారా 79 కోట్ల రూపాయలు విలువ చేసే 5 లక్షల 37 వేల టన్నుల సరకుల మార్పిడి జరిగింది. ఈ రేవుద్వారా బొగ్గు కాటీ పీచు, అవుడు విదేశాలకు ఎగుమతి అవుతాయి. అవికాక శ్రేష్ఠమయిన ముడి ఇనుము, ఇనుప దిమ్మలు దూరప్రాచ్యదేశాలకు తూర్పు యూరప్ దేశాలకు ఎగుమతి అవుతాయి.

బ్రిటన్, గ్రీసు, జపాన్, రష్యా, నైజీరియా, పెనామా మొదలైన దేశాలకు చెందిన సుమారు 150 ఓడలు ప్రతిఏటా రేవుకు వస్తూపోతూ వుంటాయి. గతఅయిదు సంవత్సరాలలోను ఈ రేవు 187 కోట్ల రూపాయలు విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించింది.

రేవు అభివృద్ధి

మొదటి మూడు పంచవర్ష ప్రణాళికల సమయంలోనూ ఈ రేవు అభివృద్ధిని గురించి ప్రభుత్వం అంతగా పట్టించుకొనలేదు కాని నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఈ రేవు అభివృద్ధిని గురించి కొంతవరకు పరిశీలన జరిగింది.

ప్రతి రాష్ట్రంలోనూ ఒక చిన్న ఓడరేవును అభివృద్ధిపరచాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం. రాష్ట్రంలో వున్న ఏడు చిన్న రేవులలోనూ కాకినాడ రేవును ఎన్నిక చేయడం జరిగింది. దీని అభివృద్ధికి గాను 1,52,89,000 రూపాయలు కేంద్రం కేటాయించింది.

ఈ ధనం తోడ్పాటుతో రైల్వే మార్గాలను స్వాధీనపరచుకొనడం, రైలుమార్గాన్ని ఓడలవ్యాపారానికి అనువుగా మార్చడం, సముద్రంలో మేటవేసిన ఇసుకను తొలగించడం, నౌకాయాన పరికరాలను సమకూర్చడం మొదలైన అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ రేవును మంజూరు అయిన అయిదు యాంత్రికపడవలలోనూ ఇంకనాలుగు రెండు యాంత్రిక పడవల నిర్మాణాన్ని పూర్తి చేశారు. మరి మూడు పడవల నిర్మాణం కూడా పూర్తి కానున్నది.

అయితే ఈ రేవుకు ప్రధానమైన సమస్య ఏదురయింది. "హోప్" దీవి అనతడే ఇసుకదిబ్బ ఏటేటా ఎదుగుతూ వుంది. ఈ పెరుగుదలను అరికట్టకపోతే రేవు మూసివేసే ప్రమాదం ఏర్పడగలదు. ఈ ప్రమాదాన్ని కేంద్ర సాంకేతిక నిపుణుల బృందం గమనించి సముద్రంలో ఒక కిలోమీటరు పొడవులో గోడ కట్టడానికి నిశ్చయించింది. ఈ పథక నిర్వహణకు 7.40 కోట్ల రూపాయలు వ్యయం కాగలదు.

త్వరలో కాకినాడలో నెలకొల్పనున్న ఎడువు కర్మాగారం దృష్ట్యా. ఈ గోడ నిర్మాణానికి ప్రాధాన్యత వచ్చింది. అదికాక రాష్ట్ర ప్రభుత్వం 24 లక్షల రూపాయల వ్యయంతో అయిదు కిలోమీటర్ల పొడవున పోర్టుపరిధిలో రోడ్డును నిర్మించింది. ఈ నూతన పథకాలను చేపట్టడం వలన ఇకనుంచి పాలీనా 15 లక్షల టన్నుల సరకుల ఎగుమతి చేయడానికి అవకాశం చిక్కగలదు ఇకనుంచి ఈ రేవును చిన్న రేవుగా పరిగణించనక్కర లేదు సముద్రంలో గోడ నిర్మాణం పూర్తి అయితే, ఓడలు సరాసరిఒడ్డుకు చేరగలవు. అందువల్ల ఎగుమతి దిగుమతులు సులువు కాగలవు

రేవు వ్యాపారాభివృద్ధి

కాకినాడ రేవు నుంచి 1956-57 సంవత్సరంలో 4,64,106రూపాయలు ఆదాయం రాగా 1975-76 సంవత్సరంలో 19,50,576 రూపాయలకు ఆదాయం పెరిగింది. 20 సంవత్సరాల క్రితం 7 కోట్లరూపాయలు విలువగల సరకులు ఎగుమతి కాగా గత సంవత్సరంలో 60 కోట్లరూపాయల విలువైన సరకులు ఎగుమతి అయాయి. గతంలో 9.80 లక్షల టన్నులు ఎగుమతి కాగా గత సంవత్సరం 5.48 లక్షల టన్నుల వివిధరకాల సరకులు ఎగుమతి అయ్యాయి

ఈ విధంగా కాకినాడ ఓడరేవు దినదినాభివృద్ధి చెందుతోంది

— "ఆంధ్రజ్యోతి" ప్రతినిధి.
కాకినాడ



వార్ఫ్ ప్రక్కన వున్న పడవలలోకి క్రేనులతో పొగాకు లోడు చేస్తున్న దృశ్యం



కాకినాడ రేవులో నిలిచి వున్న ఓడలలోకి తవుడు బస్తాలు ఎగుమతి చేస్తున్న దృశ్యం

1977 మార్చి 28 సోమవారం
శ్రీ పింగళనామ సంవత్సర
చైత్ర శు॥ అష్టమీ॥ మ॥ 12_26
ఆరుద్ర॥ మ॥ 12_34
వర్జ్యం॥ రా॥ 1_24 నుంచి 3_03 వరకు

* * *

1977 మార్చి 29 మంగళవారం
శ్రీ పింగళనామ సంవత్సర
చైత్ర శు॥ నవమీ॥ మ॥ 1_35
పునర్వసు॥ మ॥ 2_12
వర్జ్యం॥ రా॥ 10_31 నుంచి 12_16 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

అసెంబ్లీ రద్దు, ఎన్నికలకై షేక్ అబ్దుల్లా సిఫారసు

న్యూఢిల్లీ, మార్చి 26— అసెంబ్లీని "వెంటనే" రద్దు చేయాలని కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా నేడు రాష్ట్ర గవర్నర్‌కు సలహా ఇచ్చారు. 25 మా సాలక్రితం ఏర్పడిన తన మంత్రివర్గానికి మద్దతును ఉపసంహరించుకోవడానికి విన్న కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన కారణంగా రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం ఏర్పడిన దృష్ట్యా ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా నేడు రాష్ట్ర రాజ్యాంగాన్ని అనుసరించి గవర్నరుకు పైవిధంగా సలహా ఇచ్చారు.

రాష్ట్ర రాజ్యాంగాన్నిబట్టి గవర్నర్ తన సలహాను పాటించవలసివున్నదని షేక్ అబ్దుల్లా నేటి రాత్రి "సమాచార్" విలేకరికి చెప్పారు. రాష్ట్ర రాజ్యాంగం పరిస్థితి భారత రాజ్యాంగానికి భిన్నమైనదని ఆయన పేర్కొన్నారు. గవర్నర్ అసెంబ్లీని రద్దుచేసి బాబాగా ఎన్నికలకు ఆదేశాలివ్వాలని ఆయన అన్నారు.

ఢిల్లీలోనే వున్న గవర్నరు "సమాచార్" విలేకరితో మాట్లాడుతూ, ఈ విషయమై ఒకటి రెండు రోజులలో నిర్ణయం గైకొనగలనని చెప్పారు.

రాష్ట్రపతికి రాష్ట్ర పరిస్థితిపై నివేదికను సమర్పించమన్నారా అని అడుగగా, "ఆ విషయం పత్రికలవారితో నేను చర్చించజాలను" అని శ్రీయూ పేర్కొన్నారు.

గవర్నరుతో షేక్ అబ్దుల్లా భేటీ

న్యూఢిల్లీ, మార్చి 26 — కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా నేటి ఉదయం ఇక్కడ మరొక ఎర్యాయం రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎల్. కె. ఝాను కలుసుకున్నారు.

తన కుమద్దతు ఉపసంహరించుకోవానికి విన్న కాంగ్రెసు ప్రకటించిన తరువాత షేక్ అబ్దుల్లా గవర్నరును కలుసుకోవడం యిది రెండవ పర్యాయం.

మాజీ కేంద్రమంత్రి సయీద్ మీర్ ఖాసిమ్ కూడా నేడు షేక్ అబ్దుల్లాను కలుసుకొన్నారు.



లోకసభకు ఎన్నికైన జనతాపార్టీ, ప్రజాస్వామ్య కాంగ్రెస్ సభ్యులు న్యూఢిల్లీలోని గాంధీజీ సమాధివద్ద గురువారంనాడు బాపూజీ ఆశయలక్ష్యాలను సాధించగలమని శపథం చేసినప్పటి చిత్రం. ఫొటోలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్, ఆచార్య కృపలానీ, శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌లను చూడవచ్చు

నేడే, రేపో మంత్రుల అనుబంధపు జాబితా

—ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 26— కేంద్రమంత్రివర్గంలో ప్రజాస్వామ్య కాంగ్రెస్ చేరే సమస్య చాలా త్వరలోనే పరిష్కారం కాగలదని ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేటి రాత్రి తమ ఆశాభావం ప్రకటించారు.

తమ మంత్రివర్గ ప్రథమ సమావేశానంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఈ విషయంలో ఔచ్యం కొంత ఆయోమయాన్ని, అపోహలను కలిగించిందని అయితే "త్వరలోనే అన్ని చక్కబడగలవని నేను ఆశిస్తున్నాను" అని శ్రీ దేశాయ్ అన్నారు.

మంత్రివర్గ సభ్యుల అనుబంధ జాబితా ఒకటి రెండు రోజులలో ప్రకటించగలమని ఆయన అన్నారు.

మొత్తం మంత్రివర్గం ఏర్పాటు రెండు మూడు రోజులలో పూర్తికాగలదని ఆయన అన్నారు.

నిన్న సాయంత్రం జరిగిన నూతన మంత్రివర్గ ప్రథమ సమావేశం. సోమవారం పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి చేయవలసిన ప్రసంగాన్ని గురించి ప్రధానంగా చర్చించింది.

ఎత్తికల స్వేచ్ఛగా వ్యవహరించాలని అయన కోరారు. ఎత్తికలు కేవలం ప్రభుత్వ వార్తలపైననే దృష్టి కేంద్రీకరించరాదని. జాతీయ జీవనానికి సంబంధించిన వివిధ అంశాల వార్తలు ప్రచురించాలని అయన కోరారు.

ప్రజాస్వామ్య కాంగ్రెస్ చైర్మన్ శ్రీ జగ్జీవన్‌రామ్‌ను విజ్ఞప్తి చేశారు.

ఈ విజ్ఞప్తిని ఎరిశీలించి నిర్ణయం గైకొనడానికై ప్రజాస్వామ్య కాంగ్రెస్ జాతీయ కార్యవర్గం రేపు ఇక్కడ సమావేశమౌతుందని ప్రజాస్వామ్య కాంగ్రెస్ ప్రతినిధి చెప్పారు.

జగ్‌జీవన్‌తో జె. పి. టెలిఫోన్ సంభాషణ

న్యూఢిల్లీ, మార్చి 26— కేంద్ర మంత్రివర్గంలో ప్రజాస్వామ్య కాంగ్రెస్ ప్రవేశం విషయంలో అవిశ్చిత పరిస్థితి కొనసాగుతుండగా, బొంబాయిలోని అనుపత్రిలో వున్న శ్రీ జయప్రకాశ్ నారాయణ్ శ్రీ జగ్‌జీవన్‌రామ్ మధ్య టెలిఫోన్‌ద్వారా చర్చలు జరిగాయి.

కేబినెట్ కార్యదర్శిగా శ్రీ ఎన్. కె. ముఖర్జీ

న్యూఢిల్లీ, మార్చి 26— పౌర విమానయాన, టూరిజం మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ఎన్.కె. ముఖర్జీ కేబినెట్ కార్యదర్శిగా నియమితులైనారు.

లోగడ హోంశాఖ కార్యదర్శిగా వున్న శ్రీ ముఖర్జీని, అత్యయిక పరిస్థితి ప్రకటన అనంతరం అయనను పౌర విమానయాన, టూరిజం శాఖలకు బదిలీ చేశారు.

విజయవాడలో జనతాపార్టీచే అన్నదానం

విజయవాడ, మార్చి 27— జనతాపార్టీ విజయం, జనతా ప్రభుత్వ అవతరణ సందర్భంగా, జనతాపార్టీ కార్యకర్తలు నిన్న ఇక్కడ దాదాపు 1500 మంది పేదలకు అన్నదానం చేశారు.

చరణ్ సింగ్ — హోమ్‌శాఖ | బాజ్‌పాయ్ — విదేశాంగశాఖ | హెచ్.ఎం.పటేల్ — ఆర్థిక శాఖ | అద్వానీ — సమాచార | ప్రకాశ్ సింగ్ బాదల్ — కమ్యూనికేషన్లు

కేంద్రమంత్రుల శాఖల కేటాయింపు

శ్రీ మురార్జీ దేశాయ్ మంత్రివర్గంలో నేటి ఉదయం ప్రమాణస్వీకారం చేసిన 14 మంది సభ్యులలో శ్రీ ఎ. బి. బాజ్‌పాయ్‌కు విదేశీ వ్యవహారాల శాఖ కేటాయించారు.

స్వాతంత్ర్యప్రాప్తి అనంతరం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తొలి కాంగ్రెసేతర ప్రభుత్వ మంత్రివర్గ ప్రథమ సమావేశం తర్వాత నేటి రాత్రి రాష్ట్రపతి భవన్ నుంచి మంత్రిత్వశాఖల కేటాయింపుపై అధికార ప్రకటన జారీ అయినది.

న్యూఢిల్లీ, మార్చి 28—

జనతా పార్టీ నాయకత్వాన ఏర్పడిన ఈ మంత్రివర్గంలో పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్‌కు హోంశాఖ, కేంద్రంలో ఆర్థిక శాఖ మాజీ కార్యదర్శి శ్రీ హెచ్. ఎం. పటేల్‌కు ఆర్థిక శాఖ లభించాయి.

నేడు ప్రమాణ స్వీకారం చేసిన 14 మంది మంత్రివర్గ సభ్యులకు కేటాయించగా మిగిలిన శాఖలన్నిటిని ప్రధాని శ్రీదేశాయ్ నిర్వహిస్తారని అధికార ప్రకటన పేర్కొంటున్నది. మంత్రి వర్గంలో తదుపరిచేరే వారికోసం వాటిని అట్టిపెట్టారనేది ఊహించవచ్చు.

ఇంకా కేటాయించవలసినశాఖలధోరణ, న్యాయశాఖ, పరిశ్రమలు కూడా మిగిలి వున్నాయి.

కేంద్ర మంత్రివర్గ సభ్యుల శాఖలు దిగువ విధంగా వున్నాయి :

1. శ్రీ చరణ్‌సింగ్—హోం శాఖ;
2. శ్రీ ఎ. బి. బాజ్‌పాయ్—విదేశీ వ్యవహారాల శాఖ;
3. శ్రీ హెచ్. ఎం. పటేల్—ఆర్థిక శాఖ;
4. శ్రీ ఎల్. కె. అద్వానీ—సమాచార ప్రసార శాఖ;
5. శ్రీ బిజు పట్నాయక్—ఉక్కు, పరిశ్రమ, గనుల శాఖ;
6. శ్రీ ప్రకాశ్‌సింగ్‌బాదల్—కమ్యూనికేషన్స్;
7. శ్రీ సికిందర్ భక్త్—వర్క్స్, హౌసింగ్, సరఫరాలు, పునరావాసం;
8. శ్రీ శాంతిభూషణ్—లా, జస్టిస్, కంపెనీవ్యవహారాలు;
9. డాక్టర్ ప్రతాప్ చంద్ర చందర్—విద్య, సాంఘిక సంక్షేమం;
10. శ్రీ మధుదండావతే—రైల్వేలు;
11. శ్రీమోహన్‌ధారియా—వాణిజ్యం, సివిల్ సప్లయిలు, సహకారం;
12. శ్రీపి. రామచంద్రన్—విద్యుచ్ఛక్తి;
13. శ్రీ రవీంద్ర వర్మ—పార్లమెంటరీ వ్యవహారాలు, కార్మిక శాఖ;
14. పురుషోత్తమ్ కౌశిక్—టూరిజం, పౌర విమానయానం.

శ్రీ శాంతిభూషణ్

శ్రీ శాంతిభూషణ్ అలహాబాద్ హైకోర్టులో శ్రీమతి ఇందిరా గాంధీపై శ్రీ రాజ్‌నారాయణ్ వేసిన దావాలో శ్రీ రాజ్‌నారాయణ్ తరపున న్యాయవాదిగా ప్రపంచ దృష్టిని ఆకర్షించారు.

1925 లో జన్మించిన శ్రీ శాంతిభూషణ్ 20 సంవత్సరాల వయస్సులో పైన్సు పట్టభద్రుడై, అలహాబాద్ యూనివర్శిటీ నుంచి లా డిగ్రీ తీసుకున్నారు.

1969 మార్చిలో అయన యు.పి. అడ్వకేట్-జనరల్‌గా నియుక్తుడైనప్పుడు ఆ పదవిని అంతకు పూర్వం అధిష్ఠించిన వారం దరిలోకి చిన్నవాడు.

శ్రీ మోహన్‌ధారియా

రెండుసంవత్సరాల తర్వాత తిరిగి కేంద్ర మంత్రివర్గంలోకి ప్రవేశించిన శ్రీ మోహన్ ధారియాను శ్రీ జయప్రకాశ్ ఉద్యమానికి ప్రజల సమర్థన వున్నదన్న విషయాన్ని గుర్తించని వారిని విమర్శించినందుకు అయనను అప్పటి ప్రధాని ఇందిరాగాంధి మంత్రివర్గం నుంచి తొలగించారు.

కేంద్రం నుంచి రాజీనామా చేసి సొంత నియోజకవర్గం పూనా చేరుకోగానే అయనకు అఖండ స్వాగతం లభించింది. మొన్న తిరిగి పూనా నుంచి అయన లోకసభకు ఎన్నికైనారు.

మహారాష్ట్రలో 1925 ఫిబ్రవరి 14న జన్మించిన శ్రీ ధారియా క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు.

మహారాష్ట్రలోని జంజీర్ సంస్థానం విముక్తికి జరిగిన పోరాటంలో అయన 1948లో పాల్గొని, దాని విముక్తి తర్వాత ఆ ప్రభుత్వంలో ఎనిమిదిరోజులపాటు విదేశాంగ మంత్రిగా వున్నారు. ఆ రోజులలో అయన జెయిలు జీవితానికి, కార్మికోద్యమ జీవితానికి మధ్య వుండేవాడు. అయన ప్రజా సోషలిస్టుపార్టీ సభ్యుడు. శ్రీధారియా న్యాయవాది. బొంబాయి హైకోర్టులో ప్రాక్టీసు చేశారు.

1961లో అయన పి. ఎస్. పి. నుంచి రాజీనామాచేసి, కాంగ్రెసులో చేరారు.

1964 లో అయన మొదటగా రాజ్యసభకు ఎన్నికైనారు. 1971 వరకు యింగ్ టర్క్. 1971 లో లోకసభకు ఎన్నికలయి, ప్లానింగ్ శాఖ సహాయ మంత్రి అయినారు.

శ్రీ ధారియా కూడ ప్రపంచ పర్యటన చేశారు. ఐక్యరాజ్య సమితి రజతోత్సవాలలో భారత ప్రతినిధిగా అయన పాల్గొన్నారు.

శ్రీ సికందర్ భక్త్

మొదటిసారి లోకసభకు ఎన్నికలలోనే శ్రీ సికిందర్ భక్త్‌కు క్యాబినెట్ మంత్రి పదవి లభించింది.

శ్రీ భక్త్ వయస్సు 58 సంవత్సరాలు. ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్‌లో అయన పది సంవత్సరాలుగా సభ్యుడు.

1969 వరకు అయన కాంగ్రెసులో సభ్యుడు. తరువాత పాత కాంగ్రెసులో సభ్యుడు. పాత కాంగ్రెసు వర్కింగ్ కమిటీలోను. ఎ.ఐ.సి.సి లోను అయన సభ్యుడు.

అత్యయిక స్థితికాలంలో అయన పద్దెనిమిది మాసాలు జెయిలులో వున్నారు.

పురుషోత్తంలాల్ కౌశిక్

నేడు కేంద్రంలో కేబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారంచేసిన శ్రీ పురుషోత్తమ్ లాల్ కౌశిక్ 1952 నుంచి సోషలిస్టుపార్టీ సభ్యుడుగా వున్నారు.

మధ్యప్రదేశ్ విధానసభలో సోషలిస్టు గ్రూపుకు అయన నాయకుడుగా వున్నారు.

1930 లో మహాసముండ్‌లో జన్మించిన శ్రీ కౌశిక్ విద్యాభ్యాసం రాయ్‌పూర్, సాగర్‌లలో కొనసాగింది. నాగపూర్‌యూనివర్శిటీనుంచి అయన లా డిగ్రీ పొందారు.

డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా ఆదర్శాలవల్ల ఉత్తేజంపొంది, అదివాసులకు భూములు కోసం మహాసముండ్‌లో నిరాహారదీక్ష అయన చెక్కు ఆందోళనోద్యమాలు నడిపారు.

ఆందోళన జరుపుతున్న రాయ్‌పూర్ విద్యార్థులపై పోలీసుల బల ప్రయోగాన్ని వివారించడంలో 1975 ఫిబ్రవరిలో అయన అరెస్టు అయినారు.

మధ్యప్రదేశ్ సోషలిస్టు పార్టీలో కార్యవర్గ సభ్యుడుగాను, తదుపరి రాష్ట్ర శాఖ అధ్యక్షుడుగాను అయన వ్యవహరించారు.

న్యూఢిల్లీలో గురువారంనాడు శ్రీ మురార్జీ దేశాయ్‌చేత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయిస్తున్న తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి

శ్రీ జగ్జీవన్ నిర్ణయం

(1వ పేజీ తరువాయి)

ఈ క్రింది విధంగా ఉన్నది :

"గత ఫిబ్రవరి రెండవ తేదీన కేంద్ర మంత్రి పదవికి, కాంగ్రెసు సభ్యత్వానికి నేను రాజీనామా చేసినప్పుడు దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పునరుద్ధరణకు తొడ్పడాలన్న అభిప్రాయంతోనే ఆ చర్యలను గైకొన్నాను. నా పిలుపును దేశ ప్రజలు బ్రహ్మాండంగా, అద్భుతంగా పాటించారు. కొత్త ప్రభుత్వంపై వారు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.

గత కొంది దినాలలో జరిగిన సంఘటనలు, పత్రికలలో వెల్లడైన అంశాలు నాకు ఎంతో పరితాపం కలిగించాయి ఈ రోజులలో పత్రికలకు ఒక్క మాటకూడా చెప్పకుండా మౌనం పాటించాను.

దేశంలో నేడు వెల్లివిరుస్తున్న నవచేతన దుర్దినోద్యమానికి లోకనాయక్ జయప్రకాశ్ సృష్టికర్త. విభిన్నపార్టీల మధ్య ఐక్యతను అయన సృష్టించారు. అంతేగాక నవభారత నిర్మాణం గురించి అయన ఎన్నో కలలు కంటున్నారు. ఈ నవభారత నిర్మాణకృషికి నా సేవలు అవసరమని శ్రీ జయప్రకాశ్ గారంగా అభిలషించడం నాకు ఎంతో ప్రోత్సాహాన్నిచ్చింది.

జయప్రకాశ్‌తోటి నా సంబంధాలు ఎంతో సన్నిహితమైనవి. ఆయనపట్ల నాకు గల గౌరవం అనంతమైనది. ఆ కారణంగా అయన అభిమతమే నాకు ఆదేశం వంటిది. ఆయన నాకు చేసిన కర్తవ్యం. నా దేశ ప్రజలు నా పట్లచూపిన అపార గౌరవాదరాలను. నాపైన వారు పెట్టుకున్న ఆశలను దృష్టిలో వుంచుకొని, ఎటువంటి సంకోచం లేకుండా ఏ పని, ఏ స్థానం ఇస్తారన్న ప్రసక్తిలేకుండా నా సేవలను మన ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్‌కి లభ్యం చేస్తున్నాను."

జగ్జీవన్‌రామ్‌తో ఫెర్నాండెజ్ ప్రభృతుల మంతనాలు

జనతాపార్టీ నాయకులు శ్రీయుతులు జార్జి ఫెర్నాండెజ్, మధులిమాయే, నానాజీ దేశ్‌ముఖ్ నేడు శ్రీ జగ్జీవన్‌రామ్, శ్రీబహుగుణలను కలుసుకొని చర్చలు జరిపారు.

ప్రజాస్వామ్య కాంగ్రెసు ప్రతినిధులు ప్రభుత్వంలో చేరే విషయం వీరి చర్చలలో ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తున్నది.

మరు. జగ్జీవన్‌రామ్ కేంద్ర మంత్రివర్గంలో చేరుతున్నారా అని విలేకరులు జార్జి ఫెర్నాండెజ్‌ను ప్రశ్నించగా, ఈ వ్యవహారం అంతా ఈరోజు పరిష్కారం కాగలదని అయన జవాబిచ్చారు.

కాంగ్రెస్‌పార్టీవిప్ ఓంమెహతా రాజీనామా

న్యూఢిల్లీ, మార్చి 26— రాజ్యసభలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ విప్‌గా నియమితులైన శ్రీ ఓంమెహతా ఆ పదవికి రాజీనామా చేసినట్టు తెలుస్తున్నది.

తక్షణమే బారువా రాజీనామా, ఎ. ఐ. సి. సి. సమావేశానికై విజ్ఞప్తి

(1వ పేజీ తరువాయి)

న్యూఢిల్లీ, మార్చి 27— ఇటీవలి లోకసభ ఎన్నికల ఫలితాల దృష్ట్యా కాంగ్రెసు అధ్యక్షుడు తక్షణమే రాజీనామా చేయడం, ఎ. ఐ. సి. సి సమావేశపరచడం రాజకీయంగా తక్షణావసరమని 19 మంది కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు నిన్న ఒక ప్రకటనలో కోరారు.

ఆ సమావేశం జరిగేలోగా పార్టీలో కాని, పార్లమెంటరీ పార్టీలోకాని తాత్కాలిక ప్రాతినిధిత్వపై పదవులకు నియామకాలు జరగరాదని వారు కోరారు.

పార్లమెంటరీ పార్టీ విప్‌ల నియామకం ప్రజాస్వామికంగా జరగలేదనివారు పేర్కొన్నారు.

15 రోజులలోగా ఎ ఐ సి.సి. సమావేశాన్ని ఏర్పాటుచేయాలని మరి 48 మంది కాంగ్రెస్ ఎం.పి.లు మరో ప్రకటనలో కోరారు.

పొందివున్నట్టు శ్రీ రాజు విశదీకరించారు.

కాంగ్రెసుపార్టీ తన మద్దతును ఉపసంహరించుకోగానే అసెంబ్లీలో మెజారిటీ పార్టీ తరపున మాట్లాడే హక్కును షేక్ అబ్దుల్లా కోల్పోయినట్టు అయనవాదించారు.

ఈ పరిస్థితి దృష్ట్యా గవర్నర్ ప్రజాస్వామ్య సూత్రాలను పాటించి, కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుని త్వరలో ఆహ్వానించగలరన్న విశ్వాసాన్ని శ్రీ రాజు వ్యక్తంచేశారు.

మొత్తం 75 మంది సభ్యులుగల అసెంబ్లీలో కాంగ్రెసు బలం 46 అని. కొందరు ఇండిపెండెంట్ సభ్యులు కూడా కాంగ్రెసు పార్టీని బలపరుస్తున్నారని శ్రీ రాజు చెప్పారు.

రెండేళ్ళ క్రితం అసెంబ్లీలో తనకు పెద్ద మెజారిటీ వున్నప్పటికి కాంగ్రెసుపార్టీ బలవంతంగా అధికారం నుంచి తప్పుకొని, తమ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి షేక్ అబ్దుల్లాకు అవకాశం ఇచ్చిందని శ్రీ రాజు తెలిపారు.

అటి ఏర్పాటు రాష్ట్రంలో మత రహిత, ప్రజాస్వామ్య శక్తుల సమైక్యానికి దారితీయగలదన్న ఆశతో కాంగ్రెసు అప్పుడు దానికి ఒప్పుకున్నదని, కాని, ఆ ఆశలు ఇప్పుడు వమ్ము అయ్యాయని, అందుచేత, పరిపాలనా నిర్వహణాధ్యాతమ అనే సీకరించడానికి కాంగ్రెసు ఇప్పుడు నిశ్చయించుకొన్నదని శ్రీ రాజు వివరించారు.

కాంగ్రెస్‌కు శ్రీ వేద్ ప్రకాశ్ దుసాజ్ రాజీనామా

హైదరాబాద్, మార్చి 27— పూర్వం మేయర్‌గా పనిచేసిన శ్రీ వేద్‌ప్రకాశ్ దుసాజ్, సికిందరాబాద్ 6వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ టి. శివలింగం మరి వంద మంది ప్రాథమిక సభ్యులతో కాంగ్రెసుకు రాజీనామా చేసి జనతా పార్టీలో చేరారు.

కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గం అత్యవసర సమావేశం మార్చి 28 వ తేదీన జరుగనున్నట్టు బెంగుళూరు వార్త.

శ్రీమతి గాంధి నాయకత్వంపై విశ్వాసం పునరుద్ఘాటన

రాష్ట్ర లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 26— కాంగ్రెస్ లెజిస్లేచరీపార్టీ నేడు శ్రీమతి ఇందిరాగాంధి ఎల్లప్పుడు తన విశ్వాసాన్ని పునః ప్రకటించింది. నేటి మధ్యాహ్నం ఇక్కడ సమావేశమైన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టి మాజీముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శాసనసభ్యుడుగా చేసిన సేవలను కూడా ఉగ్గడిస్తూ తీర్మానాన్ని పొందింది. శాసనసభ సభ్యుడుగా ఆయన విజయాన్ని సాధించాలని ఆకాంక్షించింది. శ్రీ పి.వి. నరసింహారావు, హనుమకొండ నియోజకవర్గం నుంచి లోకసభకు ఎన్నికయ్యారు.

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్‌అలీ అహమద్ మృతిపట్ల లెజిస్లేచర్ పార్టీ విచారాన్ని వ్యక్తంచేసింది. దేశానికి శ్రీ అహమద్ చేసిన సేవలను కొనియాడింది ఇతర విషయాల ఎరిశీలనకై పార్టీ తిరిగి ఏప్రిల్ రెండవ తేదీన సమావేశమౌతుంది.

లోకసభకు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించినందుకు రాష్ట్ర ప్రజలకు లెజిస్లేచర్ పార్టీ కృతజ్ఞతలు తెలియజేసింది ఈ సమావేశంలో లెజిస్లేచర్ పార్టీ సభ్యులకు ముఖ్యమంత్రి, పార్టీ నాయకుడు శ్రీ వెంగళరావు స్వాగతం పలుకుతూ, ఈ క్లిష్ట సమయంలో ఐకమత్యంగా వుండాలని విజ్ఞప్తి చేసినట్టు తెలుస్తున్నది. తనకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ ఉద్యమం జరుగుతున్నదనే వదంతిలో వాస్తవం లేదని శ్రీ వెంగళరావు చెప్పినట్టు తెలుస్తున్నది ఈ ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించినందుకు రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ చేసిన తీర్మానాన్ని రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి ప్రతిపాదించగా, న్యాయశాఖ మంత్రి శ్రీ అనిస్ పాషా బలపరిచారు.

ప్రొద్దుటూరు "కళాభారతి" తొలి వార్షికోత్సవం

ప్రొద్దుటూరు, మార్చి 27 — ప్రొద్దుటూరు సుబ్బిరెడ్డి కొట్టాలలో 'కళాభారతి' మొదటి వార్షికోత్సవం ఇటీవల జరిగింది. కార్యదర్శి శ్రీ ఎ. నాగాచారి వినేదికను సమర్పించారు. శ్రీ పి. కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు.

డాక్టరు ఎం. వంజీవరాయశర్మ, శ్రీ పొన్నతోట సుబ్బారావు' శ్రీ జనార్దన్, శ్రీ టి శివరామశర్మ మాట్లాడిన పిదప "కళాభారతి" అధ్యక్షులు శ్రీ జి.వి. నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

రాజధానిలో 28న జనతాపార్టీ ఊరేగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27— కేంద్రంలో జనతా పార్టీ ప్రభుత్వంఏర్పాటుపట్లసంతోషసూచకంగా జనతాపార్టీ నగర శాఖ ఈ నెల 28న ఒక ఊరేగింపు జరుపనున్నట్టు కార్యదర్శి శ్రీ ఎస్. నరసింహారెడ్డి నిన్న ఒక ప్రకటనలో తెలియజేశారు. ఊరేగింపు అనంతరం జరిగే బహిరంగసభలో జనతా పార్టి రాష్ట్ర నాయకులు ప్రసంగిస్తారు.

SOUTH CENTRAL RAILWAY

దక్షిణ మధ్య రైల్వే

రైలు ప్రమాదంపై చట్టబద్ధమైన విచారణ

శ్రీ కె. ఎస్. కామత్, అడిషనల్ కమిషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ, సదరన్ సర్కిల్, బెంగుళూరు (మినిస్ట్రీ ఆఫ్ టూరిజం మరియు సివిల్ ఏవియేషన్ భారత ప్రభుత్వం) వారు దక్షిణ మధ్య రైల్వేకి చెందిన దోర్నకల్ భాజీపేట ట్రాడ్ గేజ్‌పై వున్న కే పముద్రం స్టేషన్‌వద్ద ది 25-3-1977 రాత్రి గూడ్సురైలు, నెం. 76 అప్ వాల్టేరు-భాజీపేట ట్రాడ్ గేజ్ ప్యాసెంజరుతోడి కొన్న ప్రమాదం గురించి సోమవారం ది 28-3-1977 గం 11-00 లతో ప్రారంభించి భాజీపేట స్టేషన్‌వద్ద చట్టబద్ధమైన విచారణ జరుపుదురు

పై ప్రమాదమునకు సంబంధించి తెలిసిన విషయాలను ఎవరైననూ వారికి ఇష్టమైనచో ది 28-3-1977 న భాజీపేట స్టేషన్‌వద్ద వాక్యం ఇవ్వవచ్చును లేక నెం.7 కేప్రాది రోడ్డు గాంధీనగర్ బెంగుళూరు-560 009 వద్దగల అడిషనల్ కమిషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ వారికి వ్రాయవచ్చును

జనరల్ మేనేజర్,
దక్షిణ మధ్య రైల్వే.

PUB/541

సోమవారంనాడు రాజ్‌నారాయణ్ ప్రమాణస్వీకారం

జె. పి. ప్రభృతుల కోరిక మేరకు నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 26— కేంద్ర మంత్రిగా శ్రీ రాజ్‌నారాయణ్ సోమవారంనాడు ప్రమాణస్వీకారం చేస్తారు.

గత రాత్రి ప్రకటించిన క్యాబినెట్ మంత్రుల ఊరికాలోనే శ్రీ రాజ్‌నారాయణ్ పేరు ఉన్నది. అయితే అయన ఈ రోజు ప్రమాణస్వీకారం చేయలేదు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్, ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్, శ్రీ చరణ్‌సింగ్ శ్రీ ఎస్. ఎం జోషి, శ్రీ మధులిమాయే మున్నగు జనతా పార్టీ నాయకుల కోరికపై జాను మంత్రివర్గంలో పుండడానికే నిర్ణయించుకున్నట్టు శ్రీ రాజ్‌నారాయణ్ ప్రకటించారు.

మంత్రివర్గంలో చేరరాదని తా వింతకు ముందు గైకొన్న నిర్ణయానికి శ్రీ జగ్‌జీవన్‌రామ్ గైకొన్న నిర్ణయంతో ఎట్టి సంబంధంలేదని శ్రీ రాజ్‌నారాయణ్ స్పష్టపరిచారు.

తా నీ రోజు శ్రీ జగ్‌జీవన్‌రామ్‌తో అయిదు గంటలపాటు సమావేశం జరిపి మంత్రివర్గంలో చేరవలసిందిని అయనను కోరానని. మంత్రివర్గంలో చేరి జనతా పార్టితో కలసి ఎలిచేయవలసిందిని అయనను తాను మళ్ళీకోరుతున్నానని శ్రీ రాజ్‌నారాయణ్ తెలిపారు.

ప్రజాస్వామ్య కాంగ్రెసులో ఇరుపురి చేరిక

ప్రొద్దుటూరు, మార్చి 27— కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణ కాంగ్రెసు మాజీ సెక్రటరీ శ్రీ చీకటి రామసుబ్బయ్య, పట్టణ యువజన కాంగ్రెసు కమిటి మాజీ సెక్రటరీ శ్రీ ఇల్లూరు వెంకటస్వామి ప్రజాస్వామ్య కాంగ్రెసులో చేరుతున్నట్లు ప్రకటించారు.

ప్రజాస్వామ్య కాంగ్రెస్‌కు జె. పి. విజ్ఞప్తి

న్యూఢిల్లీ మార్చి 26 — నూతన ప్రధానికి ప్రజాస్వామ్య కాంగ్రెస్ పూర్తి సహకారాన్ని మద్దతును, సౌహార్దతను ఇవ్వనలని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు ప్రజాస్వామ్య కాంగ్రెస్ చైర్మన్ శ్రీ జగ్‌జీవన్‌రామ్‌ను విజ్ఞప్తి చేశారు.

ఈ విజ్ఞప్తిని ఎరిశీలించి నిర్ణయం గైకొనడానికై ప్రజాస్వామ్య కాంగ్రెస్ జాతీయ కార్యవర్గం రేపు ఇక్కడ సమావేశమౌతుందని ప్రజాస్వామ్య కాంగ్రెస్ ప్రతినిధి చెప్పారు.

ఇంటర్మీడియెట్ పరీక్షలకు 95 వేల మంది విద్యార్థులు హాజరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27—నిన్న ప్రారంభమయిన ఇంటర్మీడియెట్ పరీక్షలు వచ్చే నెల 18వ తేదీతో ముగుస్తాయి ఈ పరీక్షలకు మొత్తం 95 వేల మంది విద్యార్థులు హాజరయ్యారని అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ పరీక్షలు జరుగుతున్న 201 కేంద్రాలలో 180 కేంద్రాలలో ఉపాధ్యాయేతర సిబ్బంది పరీక్షల పనులకు గైడు హాజరయ్యారని, నీరి గైడుహాజరు వల్ల పరీక్షల నిర్వహణకు ఎటువంటి ఇబ్బంది లేదని అయన నిన్న పేర్కొన్నారు.

వ్యవసాయ పరికరాలకు అమ్మకం పన్ను మినహాయింపు సమస్య

త్వరలో మంత్రివర్గ ఉపసంఘం తుదినిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27— అమ్మకం పన్ను నుంచి వ్యవసాయ పనిముట్లను మినహాయించే విషయంపై కేబినెట్ సబ్ కమిటీ తుదినిర్ణయాన్ని గైకొంటుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నిన్న శాసనమండలిలో ప్రకటించారు.

శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎమ్ జె మాణిక్యరావు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం నివేదిక కోసం ఎదురు చూస్తున్నదని అయన చెప్పారు.

శ్రీ అది నారాయణరెడ్డి ప్రశ్నకు శ్రీ రాజమల్లు సమాధానమిస్తూ: రాష్ట్రంలో పనిచేస్తున్న సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సంఖ్య 3 342 అని అన్నారు.

1975 జూలై ఎనిమిదవ తేదీ నుంచి పని చేస్తున్న తాత్కాలిక సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సర్వీసులను క్రమబద్ధం చేసే విషయంలో, సక్రమమైన చర్య గైకొనవలసిందని కోరుతూ ముఖ్యమంత్రికి రాష్ట్ర సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సమన్వయసంఘం ఒక మెమొరాండం సమర్పించిందనిమంత్రి శ్రీ రాజమల్లు తెలియజేశారు.

1976 జూన్‌నెలలో నిర్వహించిన ప్రత్యేక కార్యశాలను నిర్ణయించే పరీక్షలలో కనీసం 228మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లను ఆరుగురు డెంటల్ సర్జన్లను ఎంపిక చేసిందని, ఆ మేరకు ప్రభుత్వం అమోదించిందని, వారి సర్వీసులను క్రమబద్ధంచేసే విషయంలో తగిన చర్యలు గైకొనవలసిందని వైద్య సర్వీసుల డైరెక్టర్‌కు తెలియజేశామని మంత్రి శ్రీ రాజమల్లు చెప్పారు

శ్రీయుతులు ఎం. వి. రామారావు, టి పుల్లయ్య అడిగిన ప్రశ్నకు విద్యా మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు సమాధానమిస్తూ జిల్లా పరిషత్తు హైస్కూళ్ళను జూనియర్ కళాశాలలుగా మార్చివేసిన సమయంలో జిల్లా పరిషత్తు నుంచి ఉపాధ్యాయ ఉపాధ్యాయేతరసిబ్బందిని ప్రభుత్వం తీసుకున్నదని. కాని సిబ్బందిని ఇంత వరకు ప్రభుత్వ సర్వీసులలోకి తీసుకోవడం జరగలేదని. ప్రభుత్వం ఈ విషయాలను పరిశీలిస్తుందని చెప్పారు.

వేతనం ఎరిమితిని 3 600 నుంచి ఆరువేల రూపాయల వరకు పెంచవలసిందని కోరుతూ ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు అందాయని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని అయనతెలిపారు.

గిరిజనులు, గిరిజనులు కానివారి అవసరాలను గిరిజన సహకార సంస్థలు తీర్చగలుగుతున్నాయని శ్రీ పి వి. చలపతిరావు అడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి సమాధానం చెప్పారు

క్రమబద్ధమైనమార్కెట్‌నుంచి మాత్రమే వస్తువులు కొనుగోలు చేయవలసిందిగా రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సలహా మండలి ప్రభుత్వానికి సిఫారసు చేసిందన్న వార్త వాస్తవం కాదని మార్కెటింగ్, హరిజన సంక్షేమశాఖల మంత్రి శ్రీ మహేంద్రనాథ్ శ్రీ ఎం జె మాణిక్యరావు ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.



ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్‌ని మొన్న న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై. బి. చవాన్ అభినందించినప్పటి చిత్రం

కాకినాడ రేవు అభివృద్ధికి కేంద్ర సహాయ సాధనకై కృషి

—శాసనమండలిలో శ్రీ మునుస్వామి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27—కాకినాడ రేవు అభివృద్ధికై 740 లక్షల రూపాయల ఋణసహాయానికై రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి శ్రీ డి మునుస్వామి ఈ విషయాన్ని రాష్ట్ర శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ విషయాన్ని ప్రకటించారు. కాకినాడ రేవు అభివృద్ధికి కేంద్రం సహాయం ఎంతైనా అవసరమని రేవు, నౌకావిషయాల కేంద్రమండలి ఇటీవల జరిపిన సమావేశంలో అభిప్రాయపడినట్లు శ్రీ మునుస్వామి చెప్పారు. మండలి సభ్యులలో శ్రీ మునుస్వామి ఒకరు.

1976-76 సంవత్సరాంతానికి కేంద్ర ప్రభుత్వం 121 లక్షల రూపాయలను మంజూరు చేసిందని శ్రీ మునుస్వామి వివరించారు.

"అవినీతి నిరోధక చట్టానికి సవరణ ప్రతిపాదన లేదు"

అవినీతి నిరోధక చట్టానికి సవరణలు చేసే ప్రతిపాదన లేవీ లేవని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శాసనమండలిలో మొన్న చెప్పారు.

శాసనమండలిలో నిన్న సాయంత్రం శ్రీ పి. వెంకటరావు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ. 1973-74 లో ఈ చట్టం క్రింద 31 మందిని పట్టుకున్నట్టు, 74-75లో 21 మందిని పట్టుకున్నట్టు చెప్పారు.

రామగుండం గని కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

అసెంబ్లీలో ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27— రామగుండం బొగ్గు గని కార్మికులు, సింగరేణి గనుల యాజమాన్యం మధ్యగల వివాదాన్ని పరిష్కరించడంలో తాను తోడ్పడం గలుగజేసుకోగలనని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న అసెంబ్లీలో హామీ ఇచ్చారు

సి పి ఐ. సభ్యుడు శ్రీ నాగిరెడ్డి రామగుండం గని కార్మికులు పమ్మె చేస్తున్న విషయాన్ని సభ దృష్టికి తెచ్చి. ఈ పమ్మె రాష్ట్రంలోని ఇతర బొగ్గుగనులకు కూడా విస్తరించే ప్రమాదం వున్నదని హెచ్చరించారు. శ్రీ నాగిరెడ్డి సింగరేణి గనుల యాజమాన్యంపై అనేక ఆరోపణలు చేస్తూ ఆ సంస్థ పెనాల్టీ డైరెక్టర్‌ను తక్షణం బదిలీ చేయాలని కోరారు.

శ్రీ వంకా సత్యనారాయణ (సి పి ఐ) కూడా శ్రీ నాగిరెడ్డి కోరికను బలపరుస్తూ. గని కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రిని అర్థించారు.

ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ తాను ఇరు పక్షాల ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించి, సమస్యను సత్వరం పరిష్కరించడానికి కృషి చేయగలనని హామీ ఇచ్చారు.

చర్చలకు ప్రారంభం

రామగుండం గని కార్మికులు, సింగరేణి గనుల యాజమాన్యం ప్రతినిధుల మధ్య ముఖ్యమంత్రి సమక్షంలో నిన్న మధ్యాహ్నం ఇక్కడ చర్చలు ప్రారంభమైనట్టు రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ వర్గాలు తెలియజేశాయి.

శ్రీ పి. వి. కి శాసన సభ్యుల అభినందనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

హైదరాబాద్, మార్చి 27— హన్మకొండ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి లోక సభకు ఎన్నికయిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి నరసింహారావు నిన్న రాష్ట్రవిధానసభలో ప్రవేశించగానే పెక్కుమంది సభ్యులు ఆయనను అభినందించారు.

ముకుళిత హస్తాలతో ఆయన ప్రత్యభివందనాలు చేశారు.

ఆ తరువాత ఆయన ప్రెజిడీ బెంచీలు ప్రతిపక్ష స్థానాలలోకి వెళ్ళి అందరినీ పలుకరించారు. స్పీకర్ శ్రీ దశరదరామారెడ్డితో కాస్త సేపు మాట్లాడి శ్రీ నరసింహారావు సభనుంచి బయటకు వెళ్ళిపోయారు.

ఉపాధ్యాయేతర సిబ్బందిచే పరీక్షల బహిష్కరణ విరమణ

హైదరాబాద్, మార్చి 27—నిన్న ఇంటర్మీడియెట్, 10వ తరగతి పరీక్షల బహిష్కరణకు దిగిన ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ కళాశాలల, పాఠశాలల నాన్‌టీచింగ్ ఉపాధ్యాయేతర) సిబ్బంది సంఘం రేపటినుంచి బహిష్కరణను నిలుపు చేస్తున్నట్టు నిన్న రాత్రి ప్రకటించింది. నిన్న సాయంత్రం శాసనమండలిలో విద్యా మంత్రి శ్రీ ఎమ్ వి. కృష్ణారావు ఇచ్చిన హామీలను పురస్కరించుకొని బహిష్కరణ నిలుపుదల నిర్ణయం గైకొనడం జరిగింది ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ పి. జగన్మోహనరెడ్డి నాయకత్వాన ఒక కమిటీని ఉపాధ్యాయేతర సిబ్బంది కోర్కెల పరిశీలనకై ఏర్పరించినట్లు విద్యామంత్రి శాసన మండలిలో నిన్న తెలిపారు.

సాంఘిక సంక్షేమశాఖ నిధులు స్వచ్ఛంద సంస్థలకై వినియోగం

—శ్రీమతి రోడా మిస్త్రీ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27—శ్రీశైలం ప్రాజెక్టు ఎస్.ఎమ్ ఆర్. కార్మికుల విషయమై త్వరలోనే రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ సమావేశమై నిర్ణయం గైకొనగలదని ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ప్రకటించారు.

మొన్న సాయంత్రం రాష్ట్ర శాసన మండలిలో 1976-77 అనుబంధ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఈ విషయం చెప్పారు.

తొలుత అనుబంధ పద్దులపై జరిగిన చర్చలో శ్రీ జూపూడి యజ్ఞనారాయణ మాట్లాడుతూ. 25 46 200 రూపాయలు అదనంగా ఇవ్వకావడానికి అదనంగా అయిదుగురు మంత్రుల నియామకమని మన్నారు. కాకినాడ రంగరాయ వైద్య కళాశాలను ప్రభుత్వం తీసుకుంటాననడానికి రాజకీయ అభిప్రాయాలే అసలు కారణమన్నారు.

శ్రీ ఎ. చెంగల్‌రెడ్డి ప్రసంగిస్తూ, రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు స్వయం పాలన ప్రతిపత్తి పోయిందని విమర్శించారు. విశ్వవిద్యాలయాలు విడుదులు అవార్డులు ఇచ్చే సాంప్రదాయానికి స్వస్తి చెప్పాలన్నారు.

శ్రీమతి రోడామిస్త్రీ మాట్లాడుతూ: రాష్ట్ర సాంఘిక సంక్షేమనిధి స్వచ్ఛంద సంస్థలకు ఎక్కువ ఉపయోగపడేట్టు చూడాలని కోరారు.

శ్రీ ఎం జె మాణిక్యరావు మాట్లాడుతూ; విద్యకు సంబంధించినంతవరకు ప్రభుత్వ విధానాలేవి సక్రమంగా లేవని. వాటిని తిరిగి సమీక్ష చేయవలసిన అవసరం వుందని విజ్ఞప్తిచేశారు ఎయిడెడ్ కళాశాలల ఉపాధ్యాయేతర సిబ్బందికి సవరించిన వేతనాల స్కేళ్ళ విషయమై ప్రకటన జరగకుండే వారు సమ్మె ప్రారంభించగలరని కూడా ఆయన చెప్పారు.

శ్రీ కె ఎల్. మహేంద్ర (సి. పి. ఐ.) మాట్లాడుతూ, సింగరేణి బొగ్గుగనుల యాజమాన్యవర్గం కార్మికులను విపరీతంగా పీడిస్తున్నదని, ఈ విషయమై దర్యాప్తు జరిపించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ పి రామబ్రహ్మం మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 15 లక్షల జనాభాగల గిరిజనుల సంక్షేమం దృష్ట్యా ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయవలసిన అవసరం వుందన్నారు.

శ్రీ మాడ్పు బాలకృష్ణమ్మ, శ్రీ ఎం. మాదవరావు ప్రభృతులు చర్చలో పాల్గొన్నారు.

"పత్రికలపై సెన్సార్‌షిప్‌వల్ల ప్రభుత్వానికే నష్టం"

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27— పత్రికలపై సెన్సార్‌షిప్ విధించడం వల్ల ఎక్కువగా నష్టపోయేది ప్రభుత్వమేనని ఈ చర్య పాలకులకు పాలితులకు మధ్య అగాధాన్ని సృష్టిస్తుందనే అభిప్రాయాన్ని రాష్ట్ర తాత్కాలిక గవర్నర్ శ్రీ బి. డి. దేవాన్ వ్యక్తంచేశారు.

ప్రస్తుత లోకసభ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమని ఆయన అన్నారు.

మొన్న సాయంత్రం స్థానిక భవన్స్ కళాశాలలో స్నాతకోపన్యాసమిస్తూ. శ్రీ దేవాన్ ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

అహింసాయుత మార్గంలో సాధించిన ప్రస్తుత పరిపాలనలో మార్పు భారతదేశ చరిత్రలో మరుదరాని పుట్టమని ఆయన పేర్కొన్నారు.

ఇతర భాషలలో 'జర్నలిజం' అభ్యసిస్తున్నప్పటికి ఆంగ్లభాషా జ్ఞానంకూడా పెంపొందించుకోవాలని శ్రీ దేవాన్ విజ్ఞప్తి చేశారు.

తొలుత భారతీయ విద్యాభవన్ ఉపాధ్యక్షుడు శ్రీ టి కపాడియా స్వాగతం చెప్పారు.

కళాశాల నివేదికను శ్రీ వి. ఎస్. దేశాయ్ చదివారు.

భారతీయ విద్యాభవన్ గౌరవ కార్యదర్శి కుమారి ఎం. చలోపాధ్యాయ వందన సమర్పణ చేశారు.

మహారాష్ట్రవాది గోమంతక్ పార్టికి ఇద్దరు ఎం. ఎల్. ఎ. ల రాజీనామా

పానాజీ, మార్చి 27 — ముఖ్యమంత్రి శ్రీమతి శశికళ కాకోడ్కార్ నిరంకుశ పరిపాలనకు నిరసనగా అధికార మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీనుంచి ఇద్దరు ప్రముఖ ఎం. ఎల్ ఎలు శ్రీ జైసింగ్‌రావు రాసే శ్రీ పానాజీ ఆచ్లేకారీలు మొన్న రాజీనామా చేశారు అసెంబ్లీలో వారు ఇండిపెండెంట్లుగా వుంటారు.

43మంది యు. పి. శాసనసభ్యులు సి. ఎఫ్. డి. లో చేరికకు నిర్ణయం

లక్నో, మార్చి 27— ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీలోని కాంగ్రెసు, ప్రతిపక్షాలకు చెందిన 43మంది సభ్యులు ప్రజాస్వామ్య కాంగ్రెసులో చేరడానికి ఆకాంక్ష వ్యక్తం చేశారని ప్రజాస్వామ్య కాంగ్రెసు ఉత్తర ప్రదేశ్ విభాగం నాయకుడు శ్రీ రాజ్‌మంగల్ పాండే నిన్న అసెంబ్లీ స్పీకర్ శ్రీ వాసుదేవ్‌సింగ్‌కు తెలియచేశారు. ఈ మేరకు శ్రీ పాండే నిన్న స్పీకర్‌కు ఒక లేఖను వ్రాశారు.

ఈ సభ్యులు ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరికపై విడ్డియాన్ని స్పీకర్ మార్చి 30 వ తేదీన అసెంబ్లీలో ప్రకటిస్తారు.

అసెంబ్లీలో ప్రజాస్వామ్య కాంగ్రెస్ సభ్యులు ప్రత్యేకంగా కూర్చుంటారని అ. పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

అయితే, ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరాలన్న అకాంక్షను వెలిబుచ్చినట్టు పేర్కొంటూ శ్రీ రాజ్‌మంగల్ పాండే స్పీకరుకు సమర్పించిన సభ్యుల జాబితాలో

త్రిపుర అసెంబ్లీ నుంచి మార్క్సిస్టుల వాకౌట్

అగర్తలా, మార్చి 27—మొన్న ఇక్కడి త్రిపుర రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశం ప్రారంభమైనప్పుడు మార్క్సిస్టుపార్టీ సభ్యులందరూ, ఇండిపెండెంటు సభ్యులొకరు సహా పదిమంది వాకౌట్ చేశారు.

లోకసభ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును వ్యతిరేకంగా గవర్నరు సభలో ప్రసంగించడం "ప్రజాస్వామ్య విరుద్ధ"మని చెప్పి, అందుకు నిరసనగా వారు వాకౌట్ చేశారు. ప్రస్తుం రాష్ట్రం ప్రభుత్వం అధికారంలో వుండటంలో న్యాయం లేదని కూడా వారు అన్నారు.

సభలో ప్రసంగించిన తరువాత గవర్నర్ శ్రీ ఎల్. పి. సింగ్ వెళ్ళిపోగానే. కాంగ్రెసు సభ్యుడు శ్రీ సమీర్‌బర్మన్ తమకు సభలో ప్రత్యేక సీటు కేటాయించాలని చెప్పి సభ నుంచి వాకౌట్ చేశారు. తాను యింకా కాంగ్రెసుపార్టికి చెందనన్నారు. ఆ విషయంలో ఒక దరఖాస్తు పెట్టవలసిందిని స్పీకర్ ఆయనను కోరారు.

తమిళనాడు గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్‌కు అభినందన సందేశం పంపినట్టు మద్రాసు వార్త.

"ఆంధ్రజ్యోతి" విజయవాడ

విజయవాడ ఎగ్జిబిషన్

(2వ పేజీ తరువాయి)

లేక నాట్యమో సంగీతమో ఏదో ఒక కార్యక్రమం జరుగుతూనే వున్నది. సినిమా ఒక అదనపు ఆకర్షణ. అందుకు తగిలినట్టు విద్యుత్ ప్రదర్శన కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

యువతీయువకులకు లలిత, శాస్త్రీయ సంగీతం పోటీలు, మిమిక్రీ, ఏకపాత్రాభినయం, తీగవాద్యాలు, నృత్యాల పోటీలు ఏర్పాటుచేయడం జరిగింది. ఇవి బాగా జయప్రదమైనట్టు సాంస్కృతిక విభాగం నిర్వాహకులు పేర్కొన్నారు.

శిశు ప్రదర్శన, కుసుమ ప్రదర్శన, పాడి పశువుల ప్రదర్శన వంటి వివిధ రకాల పోటీలు, ఎవరెన్ని త్రాగుబోతో అని బహుమతులు పెట్టి ఏర్పాటుచేసే డ్రింకుల కంపెనీల పోటీలు ఎగ్జిబిషన్‌కు అదనపు ఆకర్షణలు.

ప్రస్తుతానికి గత సంవత్సరానికి సాలుగున్నర లక్షల మంది ఎగ్జిబిషన్ సందర్శించినట్టు అంచనా క్రింద పడ్డాయి తం అయ లక్షల మంది ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. ఎప్రిల్ అయిదవ తేదీలో మొదలయే ఈ ఏడాది ఎగ్జిబిషన్‌కు కూడా అంతే మొత్తంలో విజిటర్లు రావచ్చునని అంచనా.

ఈ ఏడాది వ్యాపారం అంతగా సాగడం లేదని స్టాల్స్ యజమానులు అంటున్నారు, చూసి వెళ్ళేవారే ఎక్కువ కాని కొనుగోలు చేసేవారు తక్కువగా వున్నారని వారు అంటున్నారు. దుకాణాలు ఎక్కువ వుండడం, ప్రజల వద్ద అంతగా డబ్బు లేకపోవడమే ఇందుకు కారణమని ఎలుపురు చెబుతున్నారు.

ఎమైనప్పటికి, విజయవాడలో ఎగ్జిబిషన్ ఏడాది కొకసారి జరుగుట పొదుపులకు. పరిసర ప్రాంతాల ప్రజలకు మంచి వినోదంతో పాటు కిక్కిరిసిన కేంద్రంగా కూడా ఉపయోగపడుతున్నది.

శ్రీ మురార్జీ శంకరాచార్య ఆశీస్సులు

ఢాంబాయి, మార్చి 27— భారత ప్రధానిగా శ్రీ మురార్జీదేశాయ్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంలో ద్వారకాపీఠంకు చెందిన శ్రీ శంకరాచార్య తమ ఆశీర్వచనాలు తెలియజేశారు.

ఏ పరిస్థితులలోనైనా సరే అన్నిపార్టీలు కలిసి దేశ సమైక్యతను సమగ్రతను పరిరక్షించవలసిందని, సక్రమమైన మార్గాన్ని అవలంబించవలసిందని, గోవులను పూర్తిగా సంరక్షించవలసిందని అయన తన సందేశంలో కోరారు.

వర్గీకృత ప్రకటన

పెండరు నోటీసు

గ్రామ పంచాయతి కార్యాలయము,
పెనమలూరు

Roc .No. 17/77 Dt. 26-3-77

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా పెనమలూరు గ్రామ పంచాయతీలో ఈ దిగువ ఎవి చేయుటకు సీల్డుపెండర్లు ది. 11-4-77 సోమవారము సాయంత్రం 4.00 గంటల వరకు పెనమలూరు గ్రామ పంచాయతీ కార్యాలయములో కార్యనిర్వహణాధికారిచే తీసికొనబడి అదేరోజున హాజరైన పెండరు దార్ల సమక్షమున 4.30 గంటలకు తెరవబడును. డిపాజిట్లు చెల్లించని పెండర్లు అంగీకరించబడవు. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును. డిపాజిట్లు ఎస్టిమేటు మొత్తముపై 5% చెల్లించవలయును.

పని వివరము — పెనమలూరు గ్రామములో పేరంటాలు చెరువుకు ఉత్తరపు గట్టును రిపేరుచేయుట (మట్టిపని. రివిట్‌మెంటు వగైరాలతో)

ఎస్టిమేటు మొత్తము: రు. 18.000/—
చెల్లించవలసిన దరావత్తు రు 900/—

(సం) డి కోటయ్యచార్యులు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

జమాతుల్ ఇమామ్‌కు అస్వస్థత

న్యూఢిల్లీ మార్చి 27—జమాతుల్ ఇమామ్‌కు మౌలానా సయ్యద్ అబ్దుల్లా బుఖారీ నిన్న అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. అయనను అసువత్రిలో చేర్చారు. అయనపరిస్థితి సంతృప్తికరంగానే వున్నదని ఆసుపత్రి సూపరింటెండెంటు చెప్పినట్టు జమా మసీద్ వర్గాలు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొనయ్యింది.

కాంగ్రెసు నుంచి ముగ్గురు ఎం. ఎల్. ఏ.ల రాజీనామా

గాంధీనగర్, మార్చి 27—గుజరాత్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీనుంచి మరి ముగ్గురు రాజీనామా చేయడంతో అసెంబ్లీలో కాంగ్రెసు బలం మరింత తగ్గిపోయింది. శ్రీ వీరసిన్హా మొహనియా. శ్రీ వాసంజీ. కె. థాక్రార్‌లు జనతాపార్టీలో చేరగా. శ్రీ రామ్ కె లాల్‌పటేల్ ఇండిపెండెంట్‌గా వుంటానన్నారు.

దీనితో 182 మంది సభ్యులుగల అసెంబ్లీలో కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ బలం 92కు తగ్గిపోయింది.

పెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పశు సంవర్ధకశాఖ.

కార్యాలయము : సూపరింటెండెంట్ పాడి పశువుల కేంద్రం. మామునూరు, వరంగల్

నం. 364—సి/77 తేదీ : 5-3-1977

1977—78వ సంవత్సరమునకు ఈ క్రింద వివరించిన విధముగా సెంట్రలైజుడ్ నెమన్ కలెక్షన్ సెంటర్ వరంగల్లునకు ఎకువుల మేత (వరిగడ్డి మరియు వర్రిగడ్డి) సప్లయి చేయుటకు సీలుచేసిన పెండర్లు కోరబడుచున్నవి.

కావలసిన సుమారు పరిమాణం

క్ర సం	గడ్డి పేరు	సెంట్రలైజుడ్ నెమన్ కలెక్షన్ సెంటర్ వరంగల్లునకు కిలోలో
1.	వరి గడ్డి	40 000_00
2.	వర్రి గడ్డి (N.B.21)	122 000_00

గమనిక — ఈ సప్లయి వరంగల్లులోని సెంట్రలైజుడ్ నెమన్ కలెక్షన్ సెంటరుకు చేయవలెను.

II ఎస్టిమేటు ఖరీదు: రూ. 40,000_00
III కంట్రాక్టు కాలపరిమితి: 1977-78 (1978 మార్చి అఖరు వరకు)
IV పెండరు ఫారం ఖరీదు : రు. 6_50
V ఎర్నెస్టు మనీ : రూ 4000_00
VI పెండరు జారీ చేయబడుకాలము మరియు పెండర్లు అందుకొనుటకు ఆఖరు తేదీ 8_4_1977
VII పెండరు విప్పు తేదీ : 5.4_1977

పెండరు ఫారములు ఇతరులకు మార్చికూడదు. ఇంకా ఏమైనా ఇతర వివరములు కావలసియున్నవానిని సూపరింటెండెంటు పాడిపశువుల అభివృద్ధి కేంద్రము మామునూరు, వరంగల్లు వారి కార్యాలయము నుండి పొందనగును. పెండరు ఫారములను ఈ ఆఫీసునుండి పని దినములలో ఏనాటైననూ పొందవచ్చును.

తక్కువ పెండరు అంగీకరించవలెనను రాష్ట్రశాఖ డైరెక్టరు ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధకశాఖ హైదరాబాదువారు కట్టుబడి యుండెదరు. మరియు వారు ఎట్టి కారణము తెలుపకనే ఏ పెండరునైనా నిరాకరించుటకు లేక ఏ పెండరునైనా పాక్షికముగా అంగీకరించుటకు అధికారమును రిజర్వు చేయుచున్నారు.

సూపరింటెండెంటు

పోస్ట్ బాక్సు : 250
[illegible]
320/ dvo/1977/24 3-77

ఎస్. డి. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

తిరువ తెలియుచున్నదేమ పనుల కొరకు, సిక్కిమ్ డి రిజిష్టర్డ్ కంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధి చెందిన సంస్థల నుంచి సీలుచేసిన టెండర్లు దిగువ పేర్కొనబడుచున్నవి.

అధియోక్త పేరు	సమారు విలువ	ఎర్నెస్టు మనీ	టెండరు ఫారం ధర	పని పూర్తి చేయు కాలము
మహావీర్ ఖని నెం. 2, ఇన్‌క్లయిన్ మందిరం. బెల్లంపల్లి వద్ద స్టోరేజి మాగజైనులు (60 000 los.) ప్రతి ఒక్కటి కెపాసిటీ కలిగినవి 4 Nos. నిర్మించుట.				
వార్డర్ వైడు పెప్పింగ్ క్లర్క్సు మరియు గార్డు రూము నిర్మాణము మరియు క్రాప్ డ్రెయినేజి వర్కులలో సహా వాటర్ బౌండ్ మకడంతో రోడ్ వేయుట.	5.80 000/—	10.600/—	30/—	కంట్రాక్టు ఇచ్చిన తేదీ నుంచి 12 నెలలు

1. పెండరు ఫారములు 24.4_1977 తేదీ సా॥ గం. 4_00 ల వరకు అమ్మబడును
2. పెండర్లు 25_4_1977 తేదీ సా॥ గం. 5_00 ల వరకు తీసుకోబడును.
3. పెండర్లు 30_4_1977 తేదీ మ॥ గం. 12_00 లకు తెరువబడును
4. అయా మొత్తాల షెడ్యూలు మరియు స్పెసిఫికేషన్లతో పెండరు ఫారము కొరకు పనికి ఎదురుగా తెలిపిన సొమ్ము చెల్లించి అడిషనల్ జనరల్ మేనేజర్. ది ఎస్. డి. రం లిమిటెడ్, పి ఓ బెల్లంపల్లి. లేక అడిషనల్ జనరల్ మేనేజరు. ది ఎస్ డి రం. లిమిటెడ్ రామగుండం డివిజన్స్, పి. ఓ గోదావరి ఖని వారి కార్యాలయము నుండి కార్యాలయము పనిచేయు ఏ దినమునైనా ఉ. గం 9_00లు మరియు సా॥ గం 4_00ల మధ్య పొందవచ్చును.
5. ఎర్నెస్టుమనీ—అడిషనల్ జనరల్ మేనేజరు. బెల్లంపల్లి కాలరీస్. బెల్లంపల్లి లేదా అడిషనల్ జనరల్ మేనేజర్, రామగుండం డివిజన్స్ పి ఓ గోదావరి ఖని. వారి కార్యాలయమునందు నగదుగా గాని, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్త గూడెం కాలరీస్ వారి పేర ఎండార్సు చేయబడిన బ్యాంక్ ఫిక్సెడ్ డిపాజిట్ రశీదుగా గాని డిపాజిట్ చేయాలి. ఎర్నెస్టుమనీ రశీదు లేక బ్యాంక్ ఫిక్సెడ్ డిపాజిట్ రశీదు పెండరుకు జతపర్చాలి. అట్లు చేసినట్లు పెండరు పెట్టబడిన సీలుచేసిన కవరుపై వ్రాయాలి. అట్లు చేయనిచో పెండరు పరిగణనలోకి తీసుకోబడదు. పెండరు బిల్లులు డిపాజిట్లు—ఎర్నెస్టుమనీగా సరిపెట్టుకొనవలసిందిగా కోరే అభ్యర్థనలు పరిశీలించబడవు. బ్యాంకు గ్యారంటీలు అంగీకరించబడవు.
6. ఏకారణము లేకుండా, ఏ పెండరునైనా పూర్తిగా లేక పాక్షికంగా అంగీకరించుట లేదా ఏ పెండరునైనా లేక అన్ని పెండర్లను తిరస్కరించు అధికారము దిగువ సంతకదారు రిజర్వు చేసుకొని వున్నారు.
7. కంట్రాక్టు లేబరు (రెగ్యులేషన్స్ అండ్ అబాలిషన్) చట్టం 1970 మరియు కంట్రాక్టు లేబరు (రెగ్యులేషన్ అండ్ అబాలిషన్) సెంట్రల్ రూల్సు 1971 క్రింద కోరబడిన లైసెన్సు కంట్రాక్టర్లు పొందాలి.
8. కండిషనల్ పెండర్లు అంగీకరించబడవు.

కొత్తగూడెం కాలనీ
ది. 14-3_1977

ఫర్ జనరల్ మేనేజర్.

150 Advt/76-7.

ప్రధాని శ్రీ మురార్జీ విదేశాంగ విధాన ప్రకటనపట్ల పశ్చిమదేశాల హర్షం

లండన్, మార్చి 27— తమ దేశం ఏ ఒక దేశంతోను ప్రత్యేక సంబంధాలు కలిగి వుండదని ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ చేసిన ప్రకటన ఇక్కడ పశ్చిమ దేశాల దౌత్యవర్గాలలో చెప్పుకోదగిన ఆసక్తిని కలిగించింది.

శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన ప్రభుత్వం వున్న సమయంలో ప్రత్యేక స్థానం సంపాదించిన ఇండో-సోవియెట్ సంబంధాల మంది యిది మార్పు అని ఆ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నారు. అందుకు హర్షం వెలిబుచ్చుతున్నారు.

రష్యన్లతో సన్నిహిత, ప్రత్యేకసంబంధాలు కలిగి వుండటం వల్ల పశ్చిమ దేశాలలో అసంతృప్తివున్న విషయం అందరికి తెలిసిందే. ఆ విషయంపైననే ఇండియా అలీన విధానాన్ని తరచు వారు ఎగతాళి చేస్తుండేవారు.

అదే సమయంలో, ఇండియా విదేశాంగ విధానం పూర్తిగా అలీన విధానంగా వుంటుందని శ్రీ దేశాయ్ చేసిన ప్రకటనను కూడా ఆ వర్గాలు గుర్తించాయి.

బ్రిటిష్ పత్రికలు శ్రీ దేశాయ్ జీవిత చరిత్రను ప్రముఖంగా ప్రచురించాయి. ఆయన నిరాడంబరత, నిజాయితీ, ప్రజా సేవకు అంకితం కావడం ఈ జీవిత సంగ్రహంలో ప్రముఖంగా పేర్కొనడం జరిగింది. అదే సమయంలో ఆయనలోని నిరంకుశ ధోరణులను కూడా వారు గమనించకపోలేదు. అయితే, కాలం గడచినందున కొంత మార్పు వచ్చి వుంటుందని వారు విశ్వసిస్తున్నారు.

అయినప్పటికీ, పెక్కు మంది పశ్చిమ దేశాల వ్యాఖ్యాతలు, కొత్త ప్రధానమంత్రి జనతా పొత్తు విచ్ఛిన్నమయ్యే ప్రమాదంతో సహా పెక్కు సవాళ్ళను ఎదుర్కొనవలసి వుందని వాళ్ళు చెబుతున్నారు.

ఆర్థికపరిస్థితి ప్రకటించకముందు శ్రీమతి గాంధి ఎదుర్కొన్న అధిక వేతనాలు, జీతాలు, సమ్మె హక్కువంటి పారిశ్రామిక కార్యక్రమాల సమస్యలవంటి వాటిని శ్రీదేశాయ్ ప్రభుత్వం ఎదుర్కోవలసి రావచ్చునని వారు భావిస్తున్నారు.

ఆర్థికపరిస్థితి తరువాత వర్ధిల్లిన ఉత్సాహంలో ఈ రకమైన సవాళ్ళను ప్రభుత్వం తేలికగా అధిగమించగలుగుతుంది. కాని, ఆర్థికపరిస్థితి ముందు పరిస్థితులు ఏర్పడడానికి అనుమతిస్తే, తరువాత పతనం తప్పదని ఎకనమిస్టు పత్రిక వ్రాసింది.

అమె ప్రచారం, ఆమె చుట్టూవున్నవారి వల్ల, శ్రీసంజయ్‌గాంధి మాజీ ప్రధాని ఓటమికి కారణమని బ్రిటిష్ పత్రికలు యింకా వ్యాఖ్యలు చేస్తూనే వున్నాయి.

అమెరికా అధికార వర్గాల హర్షం

న్యూయార్క్, మార్చి 27— భారత ప్రధానిగా శ్రీ మురార్జీదేశాయ్ ఎదవీ స్వీకారం చేయడంపట్ల సీనియర్ అమెరికా అధికారులు, పత్రికలు హర్షదాయకమైన పరిణామంగా పరిగణిస్తున్నారు. వాషింగ్టన్, న్యూఢిల్లీల మధ్య సంబంధాలు మెరుగౌతాయని భావిస్తున్నారు.

పశ్చిమ దేశాలపట్ల స్నేహభావంతో వుంటారని భావించే దేశాయ్ నాయకత్వం క్రింద, గత కొద్ది కాలంగా మెరుగౌతున్న ఇండో—అమెరికన్ సంబంధాలు పటిష్ఠమౌతాయని వాషింగ్టన్‌లోని వర్గాలు భావిస్తున్నాయి.

లోగడ బడ్జెట్టులలో సుమారు 7.6 కోట్ల ఆర్థిక సహాయాన్ని అమెరికా కల్పించింది. ఈ సంవత్సరం బడ్జెట్టులో ఆ సహాయం చేర్చలేదు. వాషింగ్టన్‌తో ఏ విధమైన ఆర్థిక సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలను కొంటున్నారని కార్టర్ ప్రభుత్వం త్వరలో న్యూఢిల్లీని అడగవచ్చునని భావిస్తున్నారు.

"జనతా పార్టీలో చేరడం లేదు"

మంత్రి శ్రీ జి. రాజారాం ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 27 — కాంగ్రెస్ పార్టీ నుంచి వైదొలగాలన్న ఆలోచన తనకే మాత్రం లేదని రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ జి. రాజారాం నిన్న ఇక్కడ స్పష్టం చేస్తూ ఒక ప్రకటన చేశారు.

తాను జనతాపార్టీలో చేరడానికై నిర్ణయం గైకొన్నట్టు నేడు ఒక పత్రికలో (ఆంధ్రజ్యోతి కాదు) వచ్చిన వార్త నిరాధార మైనదని. అసత్యపూరిత మైనదని ఆయన పేర్కొంటూ దానిని ఖండించారు.

కొంతమంది దురాలోచన పరులు తమ ప్రయోజనాలకోసం ఇలాంటి తప్పుడు వార్తలు పుట్టిస్తున్నారని శ్రీ రాజారాం విమర్శించారు.

శ్రీమతి గాంధి పరాజయంపై సోవియెట్ పరిశీలకుల వ్యాఖ్య

మాస్కో, మార్చి 27 — సంఘ సంస్కరణలు మందకొడిగా అమలు జరపడం, ఆర్థిక స్థితి ప్రకటించడం, కుటుంబనియంత్రణ అమలుకు విపరీత చర్యలు గైకొనడం మొదలైనవే ఇండియాలో ఇటీవల జరిగిన లోకసభ ఎన్నికలలో శ్రీమతి ఇందిరాగాంధి ఘోర పరాజయానికి కారణాలని ఇక్కడ పరిశీలకులు వ్యాఖ్యానించారు.

ప్రజాస్వామ్య, జాతీయ శక్తులలో ఐక్యమత్యం లోపంకూడా ఈ అపజయానికి ముఖ్య కారణమని వారు పేర్కొన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి కుమారుడు శ్రీ సంజయ్‌గాంధితోసహా ఆమె అనుయాయులు కొంతమంది చేతుల్లో అధికారం కేంద్రీకృతమై పోవడం వల్ల ప్రజలలో తీవ్ర అసంతృప్తి చెలరేగిందని సోవియెట్ వార్తా సంస్థ 'నొవిరూమ్'లో శ్రీ పురిజన్ అనే పరిశీలకుడు వ్రాశారు.

రాజ్యాంగ పరమైన అధికారమేమీ లేకుండా శ్రీ సంజయ్ గాంధి దేశ పరిపాలనలో జోక్యం కల్గించుకోవడం కూడా ప్రజలలో అసంతృప్తికి కారణమని అయన వ్యాఖ్యానించారు.

'విదేశాలతో దేనితోనైనా ప్రత్యేకమైన సంబంధాలు ఇండియా ఏర్పరచుకోలేదు' అని భారతదేశ నూతన ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ మొన్న చేసిన ప్రకటనపై సోవియెట్ పత్రికలు ఎటువంటి వ్యాఖ్య చేయలేదు.

థాయిలెండులో సైనిక తిరుగుబాటుకు విఫలయత్నం

బ్యాంకాక్, మార్చి 27— థాయ్‌లెండ్‌లో విప్లవకారులమని చెప్పుకుంటూ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి, అధికారాన్ని హస్తగతం చేసుకున్నట్టు థాయ్‌లెండ్ రేడియో ప్రకటించింది.

ఈ మండలిలో సైనికులు నౌకా, విమానదళాల అధికారులు వున్నారని, సైనికదళం డివ్యూటీ కమాండర్ ఇన్ చీఫ్ ప్రాసర్ ధయూసిరి నాయకత్వంలో ఈ తిరుగుబాటు జరిగిందని రేడియో ప్రకటన వెల్లడించింది.

సైనికపరిపాలన సాగించడానికి వీలుగా ఈ తిరుగుబాటు జరినట్టు తెలుస్తున్నది.

ఎలాంటి రక్తపాతం జరగకుండా ఈ తిరుగుబాటు సాగినట్టు రేడియో ప్రకటన పేర్కొన్నది.

మద్రాసులో చిత్తూరు నాగయ్య విగ్రహం

మద్రాసు, మార్చి 27— తెలుగు సినీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, నాగయ్య స్మారక నిధి సమితి ఆధ్వర్యాన ఇక్కడి త్యాగరాయనగర్ పానగల్లు పార్కు— ఈశాన్య మూల ప్రతిష్ఠించిన సుప్రసిద్ధ నటన చిత్రకళాకారుడు, దర్శక, నిర్మాత, స్వాతంత్ర్య సమరయోధుడు కీర్తిశేషులు "సద్మశ్రీ" చిత్తూరు వి. నాగయ్య విగ్రహాన్ని మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి 28వ తేదీ ఉదయం 9—18 గంటలకు ఆవిష్కరిస్తారు.

నాగయ్య స్మారక సంచికను మద్రాసు మాజీ ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ పి. వి. రాజమన్నారు ఆవిష్కరిస్తారు.

రాజ్యసభ నూరవ సమావేశాలు

సోమవారం నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 27— రాజ్యసభ నూరవ సమావేశాలు వచ్చే సోమవారం నుంచి ప్రారంభమవుతాయి. వచ్చే నెల మూడవ తేదీ నాటికి రాజ్యసభకు 29 ఏళ్ళు నిండుతాయి.

రాజ్యసభ 1952 ఏప్రిల్ మూడవ తేదీన ప్రప్రథమంగా ఏర్పాటైన నాటినుంచి ఇంత వరకు సభ్యుడుగా వుంటూ వచ్చిన ఘనత కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ టూపక్ గుప్తకు దక్కుతుంది.

రాజ్యసభ మొదటి సమావేశం 1952 మే 13వ జరిగింది. అప్పుడు రాజ్యసభ సభ్యుల సంఖ్య 216 మాత్రమే. ఈ సంఖ్య ప్రస్తుతం 244 కు పెరిగింది.

ఆంధ్ర వాణిజ్య మండలి హర్షం

మద్రాసు, మార్చి 27— కేంద్రంలో జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు పట్ల ఆంధ్ర వాణిజ్య మండలి హర్షం వెలిబుచ్చింది.

అనుభవశీలియైన శ్రీ మురార్జీ నాయకత్వంలో దేశానికి ఎంతో భవిష్యత్తు వుండగలదని ఆశించవచ్చునని ఈ మండలి అధ్యక్షుడు శ్రీ ఎ.అర్. భక్తవత్సలం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఫక్రుద్దీన్ అలీఅహమద్ సేవలకు లోకసభజోహార్లు

న్యూఢిల్లీ, మార్చి 27— మాజీ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహమద్ దేశానికి చేసిన బహుముఖ సేవలను ప్రశంసించి, ఆయన మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ లోకసభ నిన్న ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఫక్రుద్దీన్ మృతికి సంతాపాన్ని వ్యక్తం చేసే తీర్మానాన్ని ప్రధాని శ్రీ దేశాయ్ సభలో ప్రతిపాదించి ఆయన మృతితో దేశం ప్రముఖ రాజకీయవేత్తను, విశిష్టమైన దేశభక్తుని కోల్పోయిందని అన్నారు.

కీర్తిశేషుడు ఫక్రుద్దీన్ అలీ అహమద్ తిరుగులేని జాతీయవాది అని, మన రాజకీయ రంగంలో హుందాతనం మూర్తీభవించిన వ్యక్తులలో ఒకరని శ్రీ దేశాయ్ ప్రశంసించారు.

వినమ్రత, నిస్వార్థత వంటి విశిష్ట గుణాలు ఆయనలో స్పష్టంగా కానవచ్చేవని, మనజాతిని పటిష్టంచేసిన అదర్శాల పట్ల ఆయనకుగల విశ్వాసం అచంచలమైనదని శ్రీ మురార్జీ పేర్కొన్నారు. అనేక సంవత్సరాలపాటు ఆయన సహచరుడుగా పనిచేసే అవకాశం తనకు కలిగిందని, అతి క్లిష్ట పరిస్థితులలో కూడా స్థయిర్యాన్ని కోల్పోవకపోవడం ఆయనలోని విశిష్టతలలో ఒకటని, రాష్ట్రపతిగా శ్రీ అహ్మద్ ఆ పదవికి అధికాధిక గౌరవాన్ని సమకూర్చారని ప్రధాని అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై. బి. చవాన్ ప్రసంగిస్తూ ఫక్రుద్దీన్ అలీఅహమద్ మృతి వల్ల మన దేశం ఉత్తమపుత్రులలో ఒకరిని కోల్పోయిందనిఅన్నారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలోను, ఆ తర్వాత కూడా దేశానికి సేవచేసే భాగ్యం లభించినవారిలో ఆయన ఒకరని, ఆయన అనేక సంస్కృతుల మేళవింపుగా, అందరికి గౌరవ భాజనుడుగా ఉండేవాడని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

స్వర్గీయ అహమద్ సేవలను ప్రశంసిస్తూ పలువురు సభ్యులు ప్రసంగించిన అనంతరం, ఆయన మృతికి సంతాప సూచకంగా సభ నేటికి వాయిదా పడింది.

ఆ తరువాత ఫక్రుద్దీన్ అలీ అహమద్ మృతికి సంతాపాన్ని వ్యక్తంచేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు పలువురి ప్రగాఢ సానుభూతికి తెలిపే తీర్మానాన్ని సభ ఆమోదించింది.

లోకసభకు ఎనిమిది మంది కొత్త మంత్రుల పరిచయం

న్యూఢిల్లీ మార్చి 27 — ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నేడు లోకసభలో కొత్తగా మంత్రి పదవులు స్వీకరించిన ఎనిమిది మంది పరిచయం చేశారు. సోమవారం నాడు మరికొంత మంది మంత్రులను పరిచయం చేయగలని ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు.

విన్న పరిచయం చేసిన మంత్రుల పేర్లు—శ్రీయుతులు ప్రకాష్‌సింగ్ బాదల్, నికింద్రర్ భక్త్, డాక్టర్ పి. సి. చందర్, మధుదండావతె, మోహన్‌ధారియా, పి రామచంద్రన్, ఎ. బి. బాజ్‌పాయ్, రవీంద్ర వర్మ.

'నాటకం ఆపండి'

జగ్‌జీవన్ ఇంటివద్ద ప్రజల నినాదాలు

న్యూఢిల్లీ, మార్చి 27—సుమారు 100 మంది యువకులు నిన్న ప్రజాస్వామ్య కాంగ్రెసు నాయకుడు శ్రీ జగ్జీవన్‌రాం ఇంటి ఎదుట గుమికూడి జగ్జీవన్‌రాం పదవులు మంత్రి పదవులను స్వీకరించి ప్రజలు తమపై మోపిన బాధ్యతలను నిర్వహించాలని కోరుతూ నినాదాలు చేశారు.

వీరంతా బీహార్ నుంచి వచ్చారని, ఆయప్రకాశ్ అనుయాయులని తెలుస్తున్నది.

"శపథ్ లో" (ప్రమాణం స్వీకరించండి) జగ్‌జీవన్‌రాం నాటక్ ఐండ్ కరో, బహుగుణ నాటక్ ఐండ్ కరో, ఫెర్నాండెజ్ నాటక్ ఐండ్‌కరో, రాజ్‌నారాయణ్ నాటక్ ఐండ్ కరో (నాటకాలు ఆపండి) అంటూ నినాదాలు చేశారు.

కావలిలో ఉగాది కవి సమ్మేళనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కావలి, మార్చి 27—సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యాన ఉగాదినాడు స్థానిక ఎ. బి. ఎం. జూనియర్ కాలేజీలో కవి సమ్మేళనం ఏర్పాటుచేశారు.

పట్టణ సబ్ జడ్జి శ్రీ ఇ. వరదారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కవి సమ్మేళనానికి ముఖ్య అతిథిగా జర్నలిస్టు శ్రీ ఎ. బి. వి. నరసింహారావు హాజరైనారు. స్థానిక జర్నలిస్టు శ్రీ కె. ఎస్. ఆర్. శర్మ "సందర్భాంగ ప్రవచనం" జరిపారు.

సభ ప్రారంభంలో కావూకా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ వై. వి. రత్నం స్వాగతం చెప్పారు.

ఈ సమ్మేళనంలో శ్రీయుతులు జి. రామకృష్ణమూర్తి, ఆర్. కొండయ్య, ఎస్. శ్రీరాములు, వి. గోపాల్, ఎన్. వాసుదేవరావు, డి. అరుణకుమార్, శ్రీ వై. వి. రత్నం, శ్రీమతి డి. భాస్కరమ్మ, శ్రీమతి కె. విజయలక్ష్మి ప్రభృతులు పాల్గొన్నారు.

పీల్డ్ పబ్లిసిటీ యూనిట్ విశాఖపట్నం పీల్డ్ పబ్లిసిటీ అసిస్టెంట్ శ్రీ టి వి. పిళారావురావు దేశ ప్రగతిని వివరించే సినిమా ప్రదర్శన ఏర్పాటుచేశారు. నెల్లూరు రామకృష్ణ నాట్యమండలి తరపున శ్రీ పి. రామసుబ్బారెడ్డి రచించిన "మహారథం తదిరిందీ" ప్రదర్శించారు.

ఈ కార్యక్రమం నిర్వహణలో రేడియో సూపర్‌వైజర్ శ్రీ కె. విజయమోహనరావు తోడ్పడ్డారు.

కావలి మిత్ర మండలివారు ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో "వసంత ఋతు శోభ" అన్న అంశంపై శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి ప్రసంగించారు.

ఈ సందర్భంలో అతిథులను శ్రీ పి. వెంకటేశ్వర్లు పరిచయం చేశారు.

మద్రాసు హైకోర్టులో కేంద్రప్రభుత్వం అదనపు సలహాదారు శ్రీ ఆర్. గాంధి తన పదవికి రాజీనామా చేసినట్టుమద్రాసువార్త.

9 కోట్ల అదనపు ఆదాయంవచ్చే ప్రతిపాదనలతో ఒరిస్సా బడ్జెటు

భువనేశ్వర్, మార్చి 27—తొమ్మిది కోట్లరూపాయలు అదనపు ఆదాయం వచ్చే ప్రతిపాదనలతో 1977—78 సంవత్సరపు బడ్జెట్‌ను ఒరిస్సాముఖ్యమంత్రి, ఆర్థికశాఖను కూడా నిర్వహిస్తున్న శ్రీ బినాయక్ ఆచార్య మొన్న రాష్ట్రశాసనసభలో ప్రతిపాదించారు.

క్రొత్త ప్రతిపాదనలలో కొత్త పన్ను ప్రతిపాదనఒక్కటే వుంది. సహకారదులపై వున్న వంతెనలవద్ద పన్ను విధించారు. ఇందువల్ల 75 లక్షల రూపాయల ఆదాయం వస్తుందని అంచనా వేశారు. మిగిలిన ప్రతిపాదనలు ప్రస్తుతం వున్న సుంకాలు, టారిఫ్ రేట్లలో సవరింపులు చేశారు.

ప్రస్తుతం వున్న పన్నులు, సుంకాలు, టారిఫ్ రేట్లు సవరణవల్ల అదనంగా అమ్మకం పన్ను ద్వారా రెండు కోట్లు, విద్యుచ్ఛక్తి టారిఫ్ రేట్ల సవరణవల్ల 2.90 కోట్లు, అటవీ రెవిన్యూ ద్వారా రెండు కోట్లు, గనులరాయితీ ద్వారా ఒక కోటి, నీటి రేట్లవల్ల 45 లక్షల రూపాయలు అదనంగా వస్తుందని అంచనా వేశారు.

7.21 కోట్ల లోటుతో హిమాచల్ ప్రదేశ్ బడ్జెటు

సిమ్లా, మార్చి 27— 1977—78 సంవత్సరానికి 7.21 కోట్ల రూపాయల లోటు బడ్జెట్టు ప్రతిపాదనలను హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి శ్రీ రామ్‌లాల్ మొన్న విధానసభలో ప్రతిపాదించారు.

అదనపు పన్నులు వేయకుండా, ప్రస్తుతం వున్న పన్నులలో సవరింపుల ద్వారా 3.19 కోట్ల రూపాయల అదనపు ఆదాయం రాబట్టడానికి ముఖ్యమంత్రి కొత్త ప్రతిపాదనలు చేశారు. పి. డబ్ల్యు. డి. బిల్లులను తగ్గించడం ద్వారా రెండుకోట్ల రూపాయలు, "వ్యాపారస్తులు" అన్నపదం నిర్వచనాన్ని మార్చటం ద్వారా కలప వ్యాపారస్తుల నుంచి అదనంగా 18 లక్షల రూపాయలు, కొన్నిరకాల పెద్ద వ్యాపారస్తుల వద్దనుంచి అమ్మకంపన్నును, మూడు నెలల కొక పర్యాయంగాక, నెలవారీగా వసూలు చేయడంద్వారా కోటి రూపాయలు అదనంగా ఆదాయం వస్తుందని అంచనా వేశారు.

హిమాచల్ ప్రదేశ్‌లోని ఇరిగేషన్ రేట్లను పాత, కొత్త ప్రాంతాలలో ఒకే రకమైన రేట్లు వసూలు చేయాలని ప్రతిపాదించారు. ఇందువల్ల ప్రభుత్వానికి అదనంగా ఒక లక్ష రూపాయల ఆదాయం వస్తుంది.

65.91 కోట్ల లోటుతో యు పి. బడ్జెట్టు

లక్నో, మార్చి 27— 1977—78సంవత్సరానికి 65.91 కోట్ల రూపాయల లోటుతో తాత్కాలిక బడ్జెట్టును ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. డి తివారి మొన్న శాసనసభలో ప్రతిపాదించారు.

మణిపూర్ రాష్ట్ర బడ్జెట్టులో 10.41 కోట్ల లోటు

ఇంఫాల్, మార్చి 27 — 1977—78 సంవత్సరానికి మొత్తం 10.41 కోట్ల రూపాయల లోటు బడ్జెట్టు ప్రతిపాదనలను మణిపూర్ రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ రాజ్ కుమార్ రత్నోర్‌సింగ్ మొన్న రాష్ట్ర శాసన సభలో ప్రతిపాదించారు.

విజయనగరం విద్యార్థుల సేవలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, మార్చి 27— స్థానిక మహారాజా సంస్కృత కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మొత్తం 30 మంది ఈనెల 20వ తేదీనుంచి ఇక్కడకు చేరువలో వున్న గోకపేట గ్రామంలో జాతీయ సేవా పథకం కింద అర కిలోమీటరు మట్టిరోడ్డు వేస్తూ చెరువులో మట్టి త్రవ్వుతూ, పాతికాలను, గ్రంథాలయాన్ని నిర్మిస్తున్నారు.

గోకపేట 90 కుటుంబాలు వున్న హరిజనవాడ.

శ్రీ ఎస్. బి. జె. గోవిందాచార్యులు, శ్రీ జి. వి. ఎస్. ఆనందరెడ్డి నాయకత్వాన పీఠు త్వరితగతిని పనిచేస్తున్నారు.

కార్యక్రమంలో స్థానిక యువకులు కూడా కొంతమంది పాల్గొంటున్నారు.

కార్యక్రమం ఈ నెల 31వ తేదీ నాటికి ముగుస్తుంది.

ప్రిన్సిపాల్ శ్రీ మానాప్రగడ శేషసాయి పర్యవేక్షణలో విద్యార్థులు ఈ సేవ చేస్తున్నారు.

విజయనగరం లయన్స్‌క్లబ్‌కు నూతన కార్యవర్గం ఎన్నిక

విజయనగరం, మార్చి 27— ఇటీవల విజయనగరం లయన్స్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో కింద నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: శ్రీ ఆర్. ఎల్. కృష్ణన్, కార్యదర్శి: శ్రీ ఎం. వి. జగన్నాథరావు, కోశాధికారి: శ్రీ బి. కామరాజు.

భారత ప్రమాణాల సంస్థ నిపుణుల బృందం విశాఖ జిల్లాకు రాక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, మార్చి 27— న్యూఢిల్లీలోని భారత ప్రమాణాల సంస్థకు చెందిన 12 మంది నిపుణుల బృందం సభ్యులు శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలోని వివిధ జనపనార పరిశ్రమలను దేశ్యకేంద్రాలను సందర్శించి చెప్పుకోతగ్గ అమలవాన్ని గడించినట్టు వారి వెంట వున్న కేంద్ర జవుళి పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ ఎం. ఎస్. చక్రవర్తి [కన్వీనర్) మొన్నఇక్కడ విలేకరులతో చెప్పారు.

ఈ నిపుణుల బృందం గడించిన అనుభవం జనపనార ఉత్పత్తులకు తుది గ్రేడ్ ప్రమాణం నిర్ణయించడానికి అన్ని స్థాయిలలోను ఉపయోగపడగలదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఈ ప్రాంతంలో ఉత్పత్తిఅయ్యే జనపనారను 'బిమిలి' అని పిలుస్తారని అన్నారు. జనపనార ఉత్పత్తులకు మార్కెట్టు సౌకర్యాలు కల్పించడానికి ఉద్దేశించిన ఏర్పాట్లగురించి ఆయన వివరించారు.

ఈ నిపుణుల బృందం సభ్యులు రాజాం, పాలకొండ, శ్రీకాకుళం, పార్వతీపురం, సాలూరు, విజయనగరం మొదలైన ప్రాంతాలలోని నార మార్కెట్టు కేంద్రాలను సందర్శించడమేకాక కొండలు రైతులను కలుసుకొని రామభద్రపురం, పొందూరు ప్రాంతాలలో గ్రేడింగ్ సెంటర్లు ప్రారంభించవలసిందని వారిని కోరామన్నారు.

శ్రీకాకుళంలోని వ్యవసాయ కాలిడివ్యూటీ రైల్వే డైరెక్టర్ శ్రీ కె. సుధాకరరావు (మెస్కో) శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలో వర్యటించిన ఈ నిపుణుల బృందం వెంట వున్నారు. ఈ బృందానికి శ్రీ కె. సుధాకరరావు (బృందం సభ్యులు) నాయకత్వం వహించారు.

బొబ్బిలికి భారత ప్రమాణాల సంస్థ నిపుణుల బృందం సభ్యుల రాక

బొబ్బిలి మార్చి 27— భారత ప్రమాణాల సంస్థ నిపుణుల బృందం సభ్యులు, శ్రీ ఎస్. ఎం. చక్రవర్తి (బృందం కన్వీనర్) ఇక్కడికి వచ్చారు. ఈ బృందంలో ఇండియన్ జూట్ మిల్స్ అసోసియేషన్, జూట్ డేలర్స్, టెక్నాలజికల్ రిసెర్చి లేబరేటరీస్ ప్రతినిధులు, ఐ. ఎస్. ఐ. వ్యవసాయ మార్కెటింగ్ సలహాదారు వున్నారు. వారు గోగునార ఉత్పత్తిదార్లతోను, వర్తకులతోను శ్రీ చెలికాని అప్పయ్యరావు (గోపాలకృష్ణ జూట్ మిల్స్ డైరెక్టర్) తోను చర్చలు జరిపారు.

దేశంలోని 20 లక్షల ఎకరాలలో గోగునార ఉత్పత్తి అవుతున్నదని ఆంధ్రప్రదేశ్‌లో రెండు లక్షలు ఎకరాలలో గోగుసాగు అవుతున్నిని దేశంలో ఆరు లక్షల టన్నుల నార ఉత్పత్తి అవుతున్నదని రాష్ట్ర నాం ఉత్పత్తిదార్ల సంఘ ప్రతినిధి శ్రీ ఎ. ఎస్. భాస్కరరావు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలోను, విశాఖ జిల్లాలోను జనప, గోగునార అధికంగా ఉత్పత్తి అవుతున్నట్టు ఆయన పేర్కొన్నారు.

ఒకే కుటుంబంలో అయిదుగురి మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, మార్చి 27— ఇక్కడకు 60 కిలోమీటర్ల దూరంలోవున్న మోటు (ఒరిస్సా రాష్ట్రం) గ్రామంలో 14 వ తేదీన ఒకే కుటుంబంలోని అయిదుగురు సభ్యులు — నల్గురు స్త్రీలు, నాలుగు సంవత్సరాల బాలుడు — మరణించినట్టు ఇక్కడకు అలస్యంగా అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది

ఈ కేసుగురించి సుక్మాగిరి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పశ్చిమ ఆఫ్రికాకు చేనేత వస్త్రాల ఎగుమతి అవకాశాలు: నెల్లూరులో అధికారివివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, మార్చి 27—మద్రాసు చేనేత చేరుమూళ్ళను పశ్చిమ ఆఫ్రికాకు ఎగుమతి చేయడానికి గల అవకాశాలను పరిశీలించడానికి రాష్ట్ర చేనేత సహకార సంఘం త్వరలో ఒక ప్రతినిధి వర్గాన్ని పంపగలదని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికుల సహకార సంఘం స్పెషల్ ఆఫీసరు శ్రీ ఎస్. కుందార్కర్ తెలియజేశారు.

నెల్లూరు జిల్లాలోని ప్రాథమిక చేనేత సహకారసంఘాల జిల్లామహాసభను మొన్న నెల్లూరు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి భవనంలో ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

నెల్లూరు కోఆపరేటివ్ స్పిన్నింగ్‌మిల్స్ చైర్మన్ శ్రీ ఎస్. గోపాలకృష్ణయ్య సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ కుందార్కర్ తన ప్రసంగంలో చేనేత వస్త్రాలలో గళ్ళ వస్త్రాలకు విదేశాలలో ఎక్కువ గిరాకీ కలదని, అందువల్ల చేనేత కార్మికులు వాటిని హేచ్చుగా ఉత్పత్తి చేయాలని కోరారు.

అరు రకాల గళ్ళవస్త్రాలను ఒక్కొక్కరు మూడు వందల మీటర్ల చొప్పున ఉత్పత్తి చేయవలసిందిగా అయిదు చేనేత సహకారసంఘాలకు ఆర్డర్లను బుక్ చేశానని. వీటిని విదేశీ కొనుగోలుదారులు అమోదించిన పక్షంలో విదేశాల నుంచి పెద్ద మొత్తంలో ఆర్డర్లు రాగలవని శ్రీ కుందార్కర్ తెలియజేశారు.

జనతా చీరెల ఉత్పత్తి గురించి కూడా తాను చేనేత సహకార సంఘాల ప్రతినిధులతో చర్చించి జరినట్టు ఆయన తెలియజేశారు. వలిలో చేనేత వస్త్రాల అసిస్టెంటు డైరెక్టర్ శ్రీ షేక్ భాదరవల్లి, శ్రీ సుంకర చెన్నయ్య, శ్రీ జి. రమణయ్య ప్రభృతులు కూడా ప్రసంగించారు.

శ్రీ పి. వి. సుబ్బారెడ్డి జనతాపార్టీలో చేరిక

నెల్లూరు మునిసిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీ పి. వి. సుబ్బారెడ్డి తాను జనతా పార్టీలో చేరుతున్నట్టు ఒక ప్రకటన చేశారు. తనకు జనతాపార్టీ నాయకత్వంపై పూర్తి విశ్వాసం కలదని కూడా ఆయన పేర్కొన్నారు.

శ్రీ సుబ్బారెడ్డి లోగడ 15 సంవత్సరాల పాటు నెల్లూరు జిల్లా ఎల్. ఎల్. ఎ. చైర్మన్‌గా పనిచేశారు. ఆయన శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ సెనెట్, అకడమిక్ కౌన్సిల్ సభ్యుడు కూడా.

జూనియర్ కాలేజీల లెక్చరర్ల సమస్యలు

ముఖ్యమంత్రికి మెమొరాండం సమర్పణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 27— ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ల జీతాల స్కేళ్ళ సవరణలో తలెత్తిన సమస్యలను ఉన్నంగా పరిశీలించడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు తనను కలుసుకొన్న జూనియర్ కాలేజి లెక్చరర్ల సంఘ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.

శాసనమండలిలోని ఉపాధ్యాయ ప్రతినిధులు సర్వశ్రీ ఎం. మాణిక్యరావు, డి. శివరామరాజు, ఎం. మానివరావు, బాల కృష్ణమ్మ, లెక్చరర్ల సంఘ ప్రతినిధులు, సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ప్రసాద్ మొన్న ఇక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును కలుసుకొని ఒక వినతిపత్రం సమర్పించారు.

ప్రయివేటు జూనియర్ కాలేజి లెక్చరర్స్ అసోసియేషన్ తరపునకూడా ఒక ప్రతినిధివర్గం ముఖ్యమంత్రిని కలుసుకొని సమర్పించిన ఒక మెమొరాండంలో ప్రైవేటు జూనియర్ కాలేజీలలోని లెక్చరర్లకు కడచిన అయిదు నెలలుగా జీతాలు చెల్లించలని వివరాలను తెలియచేశారు.

ఒంగోలు

ఒంగోలు, మార్చి 27— స్థానిక పి ఎస్. ఆర్. కాలేజిలో ఉపాధ్యాయుల ఉద్యోగులు పిన్న ఇక్కడి ప్రారంభమైన ఇంటర్ పరీక్షలతోసహా అన్ని పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన కార్యక్రమాన్ని బహిష్కరించారు.

ఆగ్నేయ రైల్వే

ఏ ప్రిల్ 1, 1977 నుండి వేసవి టైంటే

కోళ్ళఫారము రైతులకు సూచన

రాబోవు మందు వేసవినుండి మీ కోళ్ళను రక్షించుకోండి. "రైతు అనుభవాలు" శీర్షికలో, తెలుగులో, తొలిసారిగా మీకోసం ప్రత్యేకముగా వెలువడిన సర్వీస్ బుల్లెటిన్ నెం. I

"వేసవిలో కోళ్ళ పెంపకము"

మీరు ఇప్పుడు ఫారం నడుపుతున్నా, కొత్తగా పెట్టాలనుకున్నా, మీ ఉచిత కాపీకొరకు నేడే ఒక కార్డు వ్రాయండి. మరుటపాలో పంపుతాము.

కె. ఎ. బేగ్,
మార్కెటింగ్ ఏజంట్ (రాజీ షేపర్)
పామర్రు, 521 157 కృష్ణాజిల్లా. ఆం.ప్ర.

ఆలోచన ప్రవాహాన్ని దోవ తీయు...
బిల్ పెన్ సిరా
తయారీలు:
ఇండస్ట్రియల్ & సెర్చికార్పొరేషన్
మదరాసు-600 041. మరియు బంగళూరు-560 003
ADWAVE/IRC/372 TEL

GOPAL
TOOTH POWDER

గోపాల్‌పల్‌పొడి
వేల్ కెమికల్ వర్క్స్, మధురై.

పాక్ ప్రధానిగా భుట్టో ఎన్నిక ఇకలాంఛనమే

ఇస్లామాబాద్, మార్చి 27— నేషనల్ అసెంబ్లీ నాయకుడుగా, అంటే ప్రధానిగా శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టోను పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ నిన్న ప్రకటించింది

అసెంబ్లీకి స్పీకర్‌గా గ్రామీణాభివృద్ధి, సాంఘిక సంక్షేమ శాఖల మంత్రి శ్రీ మాలిక్ మైరాజ్ ఖలీద్ పేరును పార్టీ ప్రకటించింది.

కొత్తగా ఎన్నికయిన అసెంబ్లీలో పాకిస్తానీ పీపుల్స్ పార్టీకి మాత్రమే ప్రాతినిధ్యం వున్నది. రేపు స్పీకర్‌కు, ఎల్లుండి ప్రధానికి లాంఛనప్రాయంగా ఎన్నికలు జరుగుతాయి.

పార్లమెంటులో ప్రాతినిధ్యంవున్న ఎనిమిది మహిళా స్థానాలలో ఒకదానికి భుట్టో సతీమణి శ్రీమతి బేగం నుస్రత్ భుట్టోను నియమించారు. అమెకెవరూ పోటీచేయలేదు.

నేషనల్ అసెంబ్లీలో మూడు స్థానాలు శ్రీ భుట్టో కుటుంబానికి లభించాయి. సింధ్‌లోని లర్కానా నియోజకవర్గం నుంచి శ్రీ భుట్టో బంధువు ముంతాజ్ భుట్టో ఎన్నికయ్యారు.

సుఖాడియాపై ఆరోపణల విచారణకు కమిషన్

తమిళనాడు సోషలిస్టుపార్టీ నాయకుడు సదాశివన్ విజ్ఞప్తి

మద్రాసు, మార్చి 27 — రాష్ట్ర గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ తరఫున ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నట్టు వచ్చిన ఆరోపణలపై విచారణకు ఒక కమిషన్‌ను నియమించాలని, తమిళనాడు సోషలిస్టు పార్టీ కార్యదర్శిగా ఎస్. ఎస్. సదాశివం మొన్న ఒక విజ్ఞప్తిచేశారు.

శ్రీ సుఖాడియా ఎన్నికలలో కలుగజేసుకొన్నారనడానికి, ఎన్నికలు కాగానే ఆయన రాజీనామా చేయడమే విదర్శనమని. గత సంవత్సరం కాలంలో ఆయన ప్రజాస్వామ్య నిరుద్ధంగా, పార్టీ ప్రతినిధిగా వ్యవహరించారని శ్రీ సదాశివం పేర్కొన్నారు.

బొంబాయి రంజీ ట్రోఫీ

197 పరుగులకు తమిళనాడు జట్టు ఆలౌట్

బొంబాయి, మార్చి 27—తమిళనాడు, బొంబాయి జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న రంజీట్రోఫీ సెమీ ఫైనల్స్ క్రికెట్ మ్యాచ్‌లో నేడు రెండవ రోజు లంచ్ విరామ సమయానికి బొంబాయి జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 33 పరుగులు చేసింది.

తమిళనాడు జట్టు నేడు ఆట ప్రారంభించిన 15 నిమిషాలకే 197 పరుగులకు అవుటయింది.

పాకిస్తాన్ జట్టు ఆలౌట్

రోసేడామినికా మార్చి 27— లింద్ వర్డ్ ఐలండ్స్, పాకిస్తాన్ జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న నాలుగు రోజుల క్రికెట్ మ్యాచ్‌లో నిన్న మొదటిరోజు సమయానికి పాకిస్తాన్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 167 పరుగులు చేసి అవుటయ్యింది.

278 పరుగులకు ఢిల్లీ జట్టు ఆలౌట్

న్యూఢిల్లీ, మార్చి 27— ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్ జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న రంజీట్రోఫీ సెమీ ఫైనల్ క్రికెట్‌మ్యాచ్‌లో నేడు రెండవరోజు లంచ్ విరామ సమయానికి ముందుగా ఢిల్లీ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 278 పరుగులు చేసి అవుటయింది.

నేటి ఉదయం రాజేందర్‌సింగ్‌హన్స్ ప్రతిభావంతమైన బౌలింగుతో నాలుగు వికెట్లను పడగొట్టారు. మదన్‌లాల్ రెండువిక్కెట్లతో సహా 37 పరుగులు చేశారు.

లంచ్ విరామ సమయానికిముందు ఉత్తర ప్రదేశ్ జట్టు బ్యాటింగ్ ప్రారంభించి విరామ సమయానికి పరుగులు చేయలేదు.

విజయ్‌అమృతరాజ్‌పై డెక్‌స్టాక్‌టన్ విజయం

రాటర్‌డామ్, (నెదర్లాండ్స్) మార్చి 27 ఇక్కడ జరుగుతున్న టెన్నిస్ టోర్నమెంట్లు సెమీ ఫైనల్స్‌లో అమెరికాకు చెందిన డెక్‌స్టాక్‌టన్ ఇండియాకు చెందిన విజయ్ అమృతరాజ్‌ను 6-1, 6-3 స్కోరు తేడాతో ఓడించాడు.

ప్రపంచ టేబుల్ టెన్నిస్‌పై ఆకాశవాణి ప్రసారం

న్యూఢిల్లీ, మార్చి 27— ఈ నెల 28 నుంచి ఏప్రిల్ అయిదవ తేదీవరకు జరిగే 34 వ ప్రపంచ టేబిల్ టెన్నిస్ పోటీలపై ఆకాశవాణి ప్రత్యక్ష వ్యాఖ్యానాన్ని ఆంగ్లంలో ప్రసారంచేస్తుంది.

ఈ వ్యాఖ్యానాన్ని ఢిల్లీ 'బి' స్టేషన్‌పై వినవచ్చునని ఒక ప్రకటనలో తెలియజేశారు.

నెల్లిఫ్రెండ్స్ జట్టు విజయం

కొడికోడ్, మార్చి 27— ఇక్కడ జరుగుతున్న మూడవ అఖిల భారత వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో మద్రాసుకు చెందిన నెల్లిఫ్రెండ్స్ జట్టు కాలికట్‌కు చెందిన కేరళ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ జట్టును 16-14, 16-14 15-10 స్కోరులో ఓడించి ఫైనల్స్‌లోకి చేరుకుంది.

మొదటి రెండు సెట్లలో నెల్లిఫ్రెండ్స్ జట్టు విరాళయం చెందిన పరిస్థితులలో జోస్ మోహన్, కెప్టెన్ ఇస్మాయిల్ ప్రతిభావంతంగా ఆడి గెలుపు సాధించారు. 6-14 స్కోరుతో వెనుకబడినపుడు వరుసగా పాయింట్లు సంపాదించి, 16-14 స్కోరుతో మొదటి రెండు సెట్లు గెలుచుకున్నారు.

ఫిరోజ్‌పూర్ నియోజకవర్గంలో ఏప్రిల్ 17న తిరిగి పోలింగ్

న్యూఢిల్లీ, మార్చి 27—ఫిరోజ్‌పూర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో వచ్చే నెల 17వ తేదీన తిరిగి పోలింగ్ జరపవలసిందిగా ఎన్నికల కమిషన్ ఆదేశించింది.

నామినేషన్ల సమయంలో బ్యాలట్ పత్రాలను తగులబెట్టినందువల్ల మార్చి 16వ తేదీన ఈ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికలను రద్దుచేయడం జరిగింది.

ఏ పార్టీలోను సభ్యురాలుగా వుండనని విజయలక్ష్మి పండిట్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 27— తాను ప్రజాస్వామ్య కాంగ్రెసులో సభ్యురాలుగా 'కొనసాగుతానని' అదే సందర్భంలో ఇంకేపార్టీలోనూ చేరబోనని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నిన్న సాయంత్రం ప్రకటించారు. ప్రజాస్వామ్య కాంగ్రెస్ జనతా పార్టీలో విలీనంకాగలదని. ప్రజా ప్రయోజనాలకై దానితోకలిసి పనిచేయగలదనే నమ్మకంతో తాను ఈ వారారంభంలో ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరానని ఆమె తన ప్రకటనలో వివరించారు.

శ్రీ విజయలక్ష్మి పండిట్ ప్రకటన పూర్తి పాఠం :

"నేను ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరనన్న వార్త ప్రజలలో తీవ్రమైన అపార్థాలను దారితీసినందుకు నేను చాలా బాధ పడుతున్నాను. కొంతమంది దీనిని తమ స్వీయ ప్రయోజనాలకు వాడుకోజూశారు. ప్రజాస్వామ్య కాంగ్రెస్ జనతా పార్టీలో విలీనమై దేశ ప్రజల ప్రయోజనాంకై ఐక్యంగా పనిచేయగలదనే నమ్మకంతో నేను ఈ వారం ఆరంభంలో ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరాను.

మనదేశ చరిత్రలో ఇది చాలా సున్నితమైన సమయం. పరిస్థితి క్లిష్టమైనప్పుడు ప్రజలకు దిశానిర్దేశం తావిచ్చే పనేదీ ఈ దశలో చేయరాదు అన్ని స్థాయిలలోనూ ఐకమత్యం నేటి అవసరం—ఇందుకై ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో సభ్యురాలుగా కొనసాగరాదని. ఇంకే ఇతర పార్టీలోనూ చేరరాదని నేను నిర్ణయించుకొన్నాను అయితే ముందటివలెనే జనతాపార్టీకి ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో సహా దాని సహచర పార్టీ లన్నింటికీ నా పూర్తి సహకారం వుంటుంది"

ఆకాశవాణి

మంగళవారం, మార్చి 29

విజయవాడ

ఉ॥ 6-55 వందేమాతరం. సుప్రభాతం. 7-00 వార్తలు. 7-05 దేశభక్తిగీతం. 7-10 భక్తిరంజని భద్రాద్రిరామ సుప్రభాతం, రామదాసు కీర్తనలు. 8-30 అన్నవరపు రామస్వామి వయోలిన్. 10-00 భద్రాచలంలో శ్రీరామ కల్యాణ మహోత్సవాలను గురించిన ప్రత్యక్ష వ్యాఖ్యానం—వ్యాఖ్యాతలు: ఎం. లక్ష్మణవతి, జె. వి. సుబ్బారాయుడు. 1-00 చిత్రతరంగిణి. 2-10 చిత్రతరంగిణి. సా॥ 7-45 హైదరాబాదు వలె. 8-35 ఆకాశవాణి రామకథ: ఇంద్రగంటి శ్రీకాంతశర్మ: ప్రసంగం. 9-45 రాగం, తానం, పల్లవి—కె. చంద్రమౌళి. గానం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 6-55 అనంతపురం జిల్లా సమాచార లేఖ. 7-30 చిత్రసీమ. 8-30 కె. రాజ్యలక్ష్మి: గానం. 10-00 భద్రాచలంలో శ్రీ సీతారామకల్యాణ మహోత్సవాలను గురించిన ప్రత్యక్ష వ్యాఖ్యానం. 12-05 ఎం. బాలమురళీకృష్ణచే రామదాసు కీర్తనల గానం. 1-00 చిత్రసీమ. సా॥ 6-15 సంగీత సుధ: ఆర్. పిచ్చుమణి: వీణ. 8-00 ధర్మజ్యోతి—నాటకం రచన: అవిశెట్టి సుబ్బారావు. 8-45 సంక్షేమ పథకాలు—రూపకం. 9-45 రాగం, తానం, పల్లవి: కె. చంద్రమౌళి: గానం.

విశాఖపట్టణం

ఉ॥ 7-30 సుబద్ధ సంగీతం: కెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్: గానం. 7-45 అరాధన. 9-00 ప్రత్యేక ప్రకటనలు. మ॥ 12-05 మధుమంజరి. 1-00 చిట్టిబాబు వీణ. సా॥ 8-00 "ధర్మజ్యోతి" నాటిక. 8-30 స్వరమాలిక. 9-45 రాగం, తానం, పల్లవి.

కడప

ఉ॥ 7-30 కర్ణాటక సంగీతం: అన్నమాచార్య సంకీర్తనలు: నాదస్వరం. 8-30 చిత్రమంజరి. మ॥ 1-00 చిత్రలహరి. సా॥ 6-15 చిత్రమాల. 8-00 "ధర్మజ్యోతి" నాటిక. 9-45 రాగం, తానం, పల్లవి: కె. చంద్రమౌళి. గానం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటి పారుదల మరియు విద్యుత్ శాఖ (నీటి పారుదల విభాగము)

సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము, నీటి పారుదల విభాగము, గుంటూరు డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంటు అథారిటీ తరఫున

చిట్ టెండరు నోటీసు

కంట్రాక్టు పద్ధతి: లంప్సము

నీటిపేన్న టెండర్లు ఈ క్రింద కనపరచిన తరగతులలో జి. ఓ. నంబరు 1077 పి. డబ్ల్యు. డి తేది 10-7-67 ప్రకారము రిజిష్టరు కాబడిన కంట్రాక్టర్ల నుండియు మరియు ప్రసిద్ధి పొందిన కంట్రాక్టు సంస్థల నుండియు ఈ దిగువ కనపరచిన పనులకుగాను డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ తరఫున సూపరింటెండింగు ఇంజనీరు నీటిపారుదల విభాగము, గుంటూరు సర్కిల్ వారిచేగాని లేక వారిచే నియమింపబడిన అధికారిచేగాని క్రింద నమోదు చేయబడిన తేదీలలో సాయంకాలము 3-00 గంటల వరకు టెండర్లు తీసుకొనబడును. అదేరోజున సాయంకాలము గం 3-30 ని.లకు టెండరుదారులుగాని వారిచే నియమింపబడిన ఏజంట్లుగాని హాజరయ్యేపక్షములో వారి సమక్షమున తెరువబడును.

పని నంబరు	పని పేరు	టెండరు డాక్యుమెంటు ఖరీదు	టెండరు తీసుకొనే తేదీ	టెండరు అందజేసే తేదీ	దరఖాస్తు తీసుకొనే చివరి తేదీ	టెండరు అందజేసే తేదీ	టెండరు దరావత్తు రుసుము: టెండరు సమయములో	టెండరు దరావత్తు రుసుము: అగ్రిమెంటు సమయములో	టెండరు నిలుపుదల
1.	ప్రకాశం జిల్లా మార్కాపురం తాలూకా పెద బొమ్మలాపురం వద్ద రాళ్ళవాగు మీద రిజర్వాయరు నిర్మించుట. సబ్ వర్కు								
1	తంబళ్ళపల్లి హైలెవెల్ ధానలు 2700 మీటర్ల నుండి త్రవ్వుట కాంక్రీటులైనింగు చేయుట. క్రాస్ మానరీ వర్కులు కట్టుట.	III వ తరగతి మరియు అంతకు పైన	25-4-77	20-4-77 నుండి 21-4-77 వరకు	16-4-77	52—13	4827/-	8215/-	0 నెలలు
2.	ఆర్. ఎఫ్. మైన్ ధానలు త్రవ్వుట కాంక్రీటులైనింగు చేయుట. క్రాస్ మానరీ వర్కులు నిర్మించుట.	II వ తరగతి మరియు అంతకు పైన	25-4-77	20-4-77 నుండి 21-4-77 వరకు	16-4-77	52—13	14910/-	9910/-	12 నెలలు
3	హెచ్ సి. వియరు మరియు సరఫ్ సుకోర్సు నిర్మాణము (మిగిలిపోయిన పనులు).	III వ తరగతి మరియు అంతకు పైన	25-4-77	20-4-77 నుండి 21-4-77 వరకు	16-4-77	52—13	5465/-	3665/-	0 నెలలు

1) టెండరు డాక్యుమెంటు ఖరీదును 882 కాస్ రిమిటెన్సెస్. పి డబ్ల్యు III అదనపు రిమిటెన్సెస్ ఖాతాలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు స్పెషల్ డివిజను మార్కాపురం వారి పేరున ట్రెజరీలో జమచేసి సదరు రశీదును దరఖాస్తునకు జతపరచవలెను. మనిఅర్డర్లు అంగీకరించబడవు.

2) టెండరు షెడ్యూల్సు నిర్ణయించబడిన ఫారములో సూపరింటెండింగు ఇంజనీరు గుంటూరు వారి కార్యాలయము నుంచి స్వయముగాగాని లేక అనుమతి పొందిన వారి ద్వారా గాని పొందవలెను ఎట్టి పరిస్థితులలోను పోస్టుద్వారా పంపబడవు. నిర్ణయించిన తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులు అంగీకరించబడవు

3. దరఖాస్తుదారు వారి రిజిస్ట్రేషన్ నూచించు నమ్మక పత్రము దరఖాస్తుతోపాటు జతపరచి పంపవలెను. లేని ఎడల టెండరు షెడ్యూలు ఫారములు నిరాకరించబడును.

4 దరావత్తు రుసుము రు 10 000 మించి వున్న పనులకు మించి దరావత్తు రుసుము షెడ్యూలు బ్యాంకుల నుంచి పొందిన బ్యాంకు గ్యారంటీలను తీసికొనబడును

5. చీఫ్ ఇంజనీరు నీటి వనరుల వారి దగ్గర రు 50 000 డిపాజిట్టు చేసినటువంటి కంట్రాక్టర్లు మాత్రము పనులకుగాను కనబరిచిన దరావత్తులో 2/3 వ వంతు చెల్లించిన చాలును చీఫ్ ఇంజనీరు నీటి వనరుల వారి దగ్గర రు. 50,000 డిపాజిట్టు చేసినటువంటి కంట్రాక్టర్ల బిల్లుల నుంచి 4½% పొదుపును ఇతర కంట్రాక్టర్ల బిల్లులనుంచి 7½% పొదుపును తదుపరి దరఖాస్తు రుసుము పట్టుకొనబడును

6 సూపరింటెండింగు ఇంజనీరు నీటిపారుదల సర్కిలు గుంటూరు వారు పైపనుల నిమిత్తమై వచ్చిన ఏ టెండరునైనను లేదా మొత్తము టెండర్లనైనను ఏ కారణము తెలుపకుండా త్రోసిపుచ్చుటకు పూర్తి హక్కు కలిగియున్నారు.

(సం) ఎ. కె. రాజు
సూపరింటెండింగు ఇంజనీరు,
నీటిపారుదల విభాగము, ఇరిగేషన్ సర్కిలు,
గుంటూరు

రు. 10,000/-లు విలువగల బహుమతులు గెలవండి. ఎంట్రీఫీజు లేదు సహాయమునకు 42 మొదటిబహుమతి : 1 టెలివిజన్ సెట్. లేక రు 3 000/- మొత్తముగల సమానా. నగదు 2 వ బహుమతి : (1) ఫేస్‌రికార్డరు లేక రేడియోగ్రాం, 3 వ కన్సలేషన్ బహుమతి : 200 లేక అపైన 4 బ్యాండ్ డీలక్స్ మోడల్ ట్రాన్సిస్టర్స్ సెట్‌దగ్గర రు.270/-లో సమానం. ప్రమోటర్ల తీర్మానం పాయిమైనది. మొట్టమొదటగా పేరు ఎంట్రీకు నగదు బహుమతి రు. 100 ఇవ్వబడును మీరు చేయవలసిం దేమిటి ?

3	18	15	6
13	8	9	12
10	11	14	7
16	5	4	17

తెల్లకాగితంపై పదహారు ఖాళీగడులను నమూనాలో ఉన్నవిధంగా తయారుచేసి 4 (నాలుగు) నుండి 19 (పంతొమ్మిది) వరకుగల అంకెలను ఒకేసారి ఉపయోగించి నిలువుగా అడ్డంగా అయినూలుగా ఎటు కూడినా మొత్తం 46 (నలభై ఆరు) వచ్చునట్లు అమర్చాలి ఫలితాలు ప్రకటించబడిన వెంటనే బహుమతి గెలిచినవారు ఆయా బహుమతులకు పోస్టేజీ, ప్యాకింగ్ ఫీజులు చెల్లించుటకు తెలియజేయబడును. ఉచిత ఫలితాల కొరకు వ్రాయండి మరియు ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో పంపాలి. అన్ని విచారణలు ఢిల్లీ కోర్టులోనే. ముగింపు తేదీ: 8-4-77

AJANTA TRADERS (A-J-8)
2/45, Geeta Colony Delhi-110031

పశువుల ఆహార మిశ్రమ కర్మాగారము—బుద్ధవరం
ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ లిమిటెడ్. ప్రభుత్వ యాజమాన్య సంస్థ

బహిరంగ వేలము

నోటీసు నెం. 1/E/77 dt 19-3-77

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునదేమనగా పశువుల ఆహారమిశ్రమ కర్మాగారము, బుద్ధవరమునందు విడువబోవుచున్న పాత గోనెసంచులను ది. 11-4-77 వ తేదీ సాయంత్రం 4.00 గంటలకు పశువుల ఆహార కర్మాగార ఆవరణయందు ప్రొజెక్టు ఆఫీసరు గారిచే బహిరంగ వేలము వేయబడును.

పై వేలములో పాల్గొనదలచినవారు రు 1000/-లు ధరావత్తు చెల్లించి వేలములో పాల్గొనవలయును.

వేలములో గెలుపొందినవారు వేలము ముగిసిన వెంటనే పూర్తి పైకము చెల్లించి వరుకు తీసికొని పోవలయును. తదుపరి వివరములు ఆఫీసు పనివేళలందు పశువుల ఆహార మిశ్రమ కర్మాగారము, బుద్ధవరం నుండి పొందవచ్చును. సుమారు 60,000 ల గోనెసంచులు వేలము వేయబడును.

(సం) ఆర్. కోటేశ్వరరావు
ప్రొజెక్టు ఆఫీసరు
పశువుల ఆహార మిశ్రమ కర్మాగారము
బుద్ధవరం, కృష్ణాజిల్లా.

గోక్కోవాలని అనిపిస్తోందా...???
దురదను నిర్మూలించే

దురదనాశక ఆయింట్‌మెంటు వాడండి
దురద మరియు చర్మరోగాల నుండి వెంటనే ఉపశమనం కల్గిస్తుంది. దాన్ని ఎల్లప్పుడూ ఏ పారను చేసే సంతులితమైన పొడ్రులేషన్.
10 మరియు 25 గ్రా. ట్యూబు ప్యాకింగులలో ధారాళంగా లభిస్తోంది.
జండు ఉత్పాదన
3 BROTHERS/TEL

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
చదవండి

యువతరం దేశభవిష్యత్తును నిర్దేశిస్తుంది!
యువతరం ప్రగతి పథంలో కోటికాంతులు విరజిమ్ముతుంది!!
అటువంటి యువతరానికి చక్కటి సందేశాన్ని అందించే చిత్రం!
విడుదల!
పెంగమూరు మూవీస్
భీష్మసంతానకథ
నిర్మాత: భువెంగళరెడ్డి
దర్శకత్వం: జి. వేణుగోపాలరావు
సుగుణలోకనాథ్
SUVARNA

నిర్యాణము

కీ॥ రు వెంకట సుబ్బారావుగారు ది. 22-3-77న బుధవారం ఉ॥ గం. 5-30 ని.లకు స్వర్గస్థులైనారని తెలియపర్చుటకు చింతించుచున్నాము. ది 2-4-77న శనివారంనాడు పెనమలూరులో మా స్వగృహమందు పెద్ద కర్మ జరుపబడును.



ఇట్లు
కీ॥ రు బలరామారావు,
డా॥ కీ॥ రు బుచ్చిబాబు: M. D.
కీ॥ రు వెంకటరత్నం,
యార్లగడ్డ మణికుమారి,
మనుమలు
కీ॥ రు సుందరాతి,
డా॥ కీ॥ రు లీలాకుమారి M.B.B.S.
కీ॥ రు సుశీలలక్ష్మి,
యార్లగడ్డ సాంబారావు,
మనుమరాండ్రు
పెనమలూరు, ది. 22-3-77.

1వ బంపర్ బహుమతి (అన్ని సీరీస్‌లు కలిపి)
రూ. 20,00,000
2వ బంపర్ బహుమతి (అన్ని సీరీస్‌లు కలిపి)
రూ. 5,00,000

ఒక్క టికెట్ రూ. 2/-

5 మొదటి బహుమతులు రూ. 1,00,000
5 రెండవ బహుమతులు రూ. 10,000
5 మూడవ బహుమతులు రూ. 5,000
50 నాల్గవ బహుమతులు రూ. 1,000
100 నాల్గవ బహుమతులు రూ. 500
1,000 అరవ బహుమతులు రూ. 100
5 000 ఏడవ బహుమతులు రూ. 20
50,000 ఎనిమిదవ బహుమతులు రూ. 10

మైసూర్ పేపర్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగుళూరు-560002

GAS-MGIL-7744 Tel

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-520010.
Editor : Nanduri Ramamohana Rao.